www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 236 గురువారం, మే 21, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


## ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

- పేధలకు ఉచిత వైద్యం అందించాల్సిందే అన్న సుప్రీం




**న్యూఢిల్లీ,మే 20 :** సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ భూములను రాయితీ ధరలకు పొందిన ప్రైవేట్ ఆస్పత్రులు ఆర్థికంగా బలహీన వర్గాలకు తప్పనిసరిగా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేసింది. మిగతా2లో...

## ఇటలీలో పీఎం మోడీ



**న్యూఢిల్లీ,మే 20 :** పలు రోజుల నుంచి విదేశీ పర్యటనలతో పీఎం మోడీ చక్కర్లు కొడుతున్నారు. తాజాగా ఇటలీలోని రోమ్‌లో ప్రధానమంత్రి అడుగుపెట్టగా , ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆయనకు స్వాగతం పలికారు. భారత్– ఇటలీ సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ఇరువురి నేతల మధ్య చర్చలు జరగనున్నాయి. పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ తనకు 'మెలోడీ' టాఫీల (చాక్లెట్ల) ప్యాకెట్‌ను బహుమతిగా ఇస్తున్న వీడియోను మెలోని స్వయంగా షేర్ చేశారు. మిగతా2లో...



## సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

**పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరయ్యే అవకాశం**

**న్యూఢిల్లీ,మే 20 :** భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకానున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశాలకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించినట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమా వేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా మిగతా2లో...

## నెట్ జీరో సిటీ తరహాలోనే
# ఫ్యూచర్ సిటీ

● అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన ● పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే 20 :** ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. మిగతా2లో...



## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

**విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు**

**59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్**

**చెన్నై,మే 20 :** దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రివర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా మిగతా2లో...

## నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

● భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్న సిఎం రేవంత్ ● తొలి పుష్కర స్నానం చేయనున్న విజయేంద్ర సరస్వతి ● హాజరు కానున్న గవర్నర్ శివప్రతాప్ శుక్లా ● విస్తృతంగా ఏర్పాటు చేసిన అధికార యంత్రాంగం




## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై
# సింగరేణి ఆసక్తి

● బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు ● కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి ● కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ



**న్యూఢిల్లీ,మే 20 :** బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి మిగతా2లో...

## గంగమాంబ జాతరలో పాల్గొన్న చంద్రబాబు

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దంపతులు**







## ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

- జూన్ 2న రెండో విడత ఇందిరమ్మ ఇండ్లకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

● సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక ● ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి ● ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్ ● పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్



**హైదరాబాద్,మే 20 :** డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు.సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ...డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు.

మిగతా2లో...

## విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు

● సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం ● నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి



**న్యూఢిల్లీ,మే 20 :** విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్‌ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో

మిగతా2లో...

గురువారం, మే 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేశారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళ నాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇది మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశించిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం' అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగిస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది.తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంఎల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

# గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

(మొదటి పేజీ తరువాయి)

భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓ.ఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు. ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయా లని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్ల కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు. ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ-ఫైబర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభు త్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకె ళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# నేటినుంచి సరస్వతీ అంత్యపుష్కరాలు

**హైదరాబాద్,మే 20 :** సరస్వతీ అంత్య పుష్కరాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మే 21వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని తెలిపారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులు ఆరోగ్యం కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పుష్కరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ పుష్కర శుభాకాంక్షలు తెలిపారు. మే 21వ తేదీ ఉదయం 5:43 గంటలకు తొలి పుష్కర స్నానంతో సరస్వతీ అంత్య పుష్కరాలు ప్రారంభంకానున్నాయి. తొలి పుష్కర స్నానం కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ చేయనుండగా, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం కానుంది. 12 రోజుల పాటు కొనసాగే ఈ పుష్కరాలకు సుమారు 30 నుంచి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.30.63 కోట్లతో భారీ ఏర్పాట్లు చేపట్టింది. పుష్కర ప్రాంతంలో భద్రత కోసం 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. 100 మంది గజ ఈతగాళ్లను నియమించడంతో పాటు ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు, సేఫ్టీ బోట్లను మోహరించారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక హారతి, తెప్పోత్సవాలకు కూడా భారీ ఏర్పాట్లు చేశారు. అదనంగా రూ.1.20 కోట్లతో ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయగా, నాగేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తి చేశారు. మీడియా సెంటర్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం చేస్తారు. పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ.1.20కోట్లలతో ప్రత్యేకంగా మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి నాగేంద్ర స్వామి ఆలయాన్ని 30 లక్షలతో పునర్నిర్మాణం చేశారు. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ నిర్వహించే హారతి, హోమాలు, తెప్పోత్సవంలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. పుష్కరాలకు హాజరయ్యే వారి సౌకర్యార్థం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించారు. దాదాపు 500 టాయిలెట్లు ప్రత్యేకగా ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి కోసం రెండు ఓ.హెచ్.ఆర్.సి లను నిర్మించారు. వాహనాల కోసం ఏర్పాటు చేసిన 23 పార్కింగ్ కేంద్రాలలోనూ తాగునీటి సౌకర్యంతో పాటు టాయిలెట్లను కూడా ఏర్పాటు చేశారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లోని 23 జోన్లలో ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు.

# ప్రభుత్వ రాయితీ పొందిన ఆస్పత్రులకు హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఇచా రోగులకు ఉచిత చికిత్స అమలు విషయంలో కోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గతంలో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ 51 ఆస్పత్రుల్లో కేవలం నాలుగు ఆస్పత్రులే నిబంధనలు పాటిస్తున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులు తమ ఇన్‌పేషెంట్ విభాగంలో 10 శాతం, అవుట్‌పేషెంట్ విభాగంలో (క్షఖఆ) 25 శాతం వరకు ఉచిత చికిత్స అందించడం తప్పనిసరని మరోసారి స్పష్టం చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి స్పష్టమైన ఐూక్షఖ రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయస్థానం తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆస్పత్రుల్లో మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వేంకటేశ్వర, మూల్ చంద్ హాస్పిటల్స్ ఉన్నాయి. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లు తేలిన ఆస్పత్రులపై గతంలో ధిక్కరణ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ అంశంపై ఢిల్లీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మే 23వ తేదీన ఢిల్లీ సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. 'యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ మూల్‌చంద్ ఖైరతీ రామ్ ట్రస్ట్' కేసులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.

# ఇటలీలో పీఎం మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఆ వీడియోకు "బహుమతికి ధన్యవాదాలు" అని ఆమె క్యాప్షన్ పెట్టారు.అదే విధంగా ప్రధానమంత్రి మోడీ బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టారెల్లాతో ప్రతినిధి బృంద స్థాయి చర్చలు జరిపారు.

ఈ ద్వైపాక్షిక సమావేశంలో పీఎం మోడీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) సిబి జార్జ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి, ఇతర సీనియర్ దౌత్య అధికారులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమావేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

# గంగమాంబ జాతరలో పాల్గొన్న చంద్రబాబు

**చిత్తూరు,మే 20 :** చిత్తూరు జిల్లా కుప్పం శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా ఉండవల్లి నుంచి హెలికాప్టర్ ద్వారా తుమ్మిసి హెలిప్యాడ్‌కు వచ్చిన సీఎం.. స్వగృహానికి చేరుకున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో శ్రీప్రసన్న తిరుపతి గంగమాంబ ఆలయానికి చేరుకున్న సీఎంకు.. అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. జాతర సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలను సమర్పించి.. ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం.. కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి

**జగిత్యాల,మే 20 :** జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్విత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్న సమయంలో సరదాగా ఆడుకునేం దుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్విండ్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఆసిఫాబాద్ గడ్డపై 'ఇందిరమ్మ పండుగ'

**కొమరం భీమ్ ఆసిఫాబాద్,మే 20 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న పేదల సొంతింటి కలలను నిజం చేసే ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' రెండో విడత కార్యక్రమానికి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వేదిక కానుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. బుధవారం రాష్ట్ర ఆబ్కారీ, మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కె. హరిత, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తదితరులతో కలిసి మంత్రి సభాస్థలి, రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్, కాగజ్‌నగర్ మండలం దాదానగర్, సిర్పూర్ పేపర్ మిల్ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ముఖ్య మంత్రి సందర్శించనున్న ప్రాంతాలతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కూడా సమీక్షించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు, ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనాలిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.

విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా డిపాటంమెంట్ చర్యలు తీసుకోవాలి.మునిసిపల్ డిపార్ట్‌మెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు.

# లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడిపేలా చూడాలి

### మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు




**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 20 (పీపుల్స్ న్యూస్) :** లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలు నడిపేలా చూడాలని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు పౌరులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని అన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం , మైనర్ డ్రైవింగ్‌కు వ్యతిరేకంగా మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు కమిషనరేట్ వ్యాప్తంగా ఒక ప్రత్యేక అమలు డ్రైవ్‌ను నిర్వహించారు. మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ఆదేశాల మేరకు, మల్కాజ్‌గిరి డీసీపీ ట్రాఫిక్-I ,డీసీపీ ట్రాఫిక్-II పర్యవేక్షణలో, అందరు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు ట్రాఫిక్ సిబ్బంది చురుకైన భాగస్వామ్యంతో ఈ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీలో, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిపై (987) కేసులు నమోదు చేసి, రూ. 3,96,900/- జరిమానా విధించారు. అంతేకాకుండా, (59) మైనర్ డ్రైవింగ్ కేసులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారి భద్రతను పటిష్టం చేయడానికి,మోటారు వాహనాల చట్టం కింద లైసెన్సింగ్ నిబంధనల అమలును నిర్ధారించడానికి, చట్ట ప్రకారం ఈ మైనర్ డ్రైవింగ్ కేసులన్నింటిపై ఛార్జిషీట్ దాఖలు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందన్నారు. ఉల్లంఘనలను గుర్తించడానికి ప్రధాన కూడళ్లు,రద్దీగా ఉండే ట్రాఫిక్ కారిడార్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను మోహరించారు. చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా వాహనం నడపడం అనేది సరైన అధికారం , శిక్షణ లేకపోవడాన్ని సూచిస్తుంది, అయితే మైనర్ డ్రైవింగ్ అనేది పిల్లలు మరియు ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదాన్ని కలిగించే ఒక ఘోరమైన నేరం. చాలా సందర్భాలలో, మైనర్ డ్రైవర్లకు వాహనాలను సురక్షితంగా నడపడానికి అవసరమైన పరిపక్వత,విచక్షణ అనుభవం ఉండవు,తద్వారా ప్రమాదాలు,ప్రాణనష్టం జరిగే అవకాశాలు పెరుగుతాయి. తల్లిదండ్రులకు, వాహన యజమానుల కు ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లను వాహనాలు నడపడానికి అనుమతించ వద్దని గట్టిగా హెచ్చరించారు. మైనర్‌ను వాహనం నడపడానికి అనుమతించే ఏ వ్యక్తి అయినా, చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం చట్టపరమైన పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుంద న్నారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రవర్తనతోనే రహదారి భద్రత ప్రారంభమవు తుందని పునరుద్ఘాటిస్తున్నారు. ఉల్లంఘనలను నివారించడానికి ప్రజల భద్రతను కాపాడటానికి కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు క్రమం తప్పకుండా కొనసాగుతాయన్నారు.

# ప్రజలకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యాపారులకు జైలు శిక్ష , జరిమానా







**హైదరాబాద్ కమిషనరేట్ , క్రైమ్ బ్యూరో, మే 20 (పీపుల్స్ న్యూస్) :** చార్మినార్ పరిసర ప్రాంతాలలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగించిన ఇద్దరు రోడ్డు పక్కన వ్యాపారాలు చేసే వ్యక్తులకు నాంపల్లి గాంధీ భవన్ లోని I స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు జైలు శిక్ష , జరిమానా విధించింది. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డిజిటల్ ఈ-పెట్టీ కేసుల ఆధారంగా ఈ తీర్పు వెలువడినట్లు చార్మినార్ ఇన్ స్పెక్టర్/ఎస్.హెచ్.ఓ టి. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం... చార్మినార్, ఖిల్వత్ ప్రాంతానికి చెందిన మహెర్ ఉన్నీసా (46) సయ్యద్ అబ్దుల్ అమైర్ (26 ) లు కేసు నమోదు చేశారు. నేరం నిరూపితం కావడంతో మేజిస్ట్రేట్ ఎమ్. భాస్కర్ ఈమెకు 01 రోజు సాధారణ జైలు శిక్ష , రూ. 100/- జరిమానా విధించారు. సయ్యద్ అబ్దుల్ అమైర్ చార్మినార్ చారిత్రక కట్టడం సమీపంలో బహిరంగ రహదారిని ఆక్రమించి, ప్రజల కదలికలకు ఇబ్బంది కలిగించినందుకు గాను పెట్టి కేసు కింద నమోదైంది. ఈ కేసును పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి 02 రోజులు సాధారణ జైలు శిక్ష రూ. 100/- జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది.

# చదర్‌ఘాట్ పెట్రోలింగ్ సిబ్బంది సమయస్ఫూర్తి

### తప్పిపోయిన మూగ, బధిర మహిళ సురక్షితంగా గుర్తింపు.




**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 20 (పీపుల్స్ న్యూస్) :** విధులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్ సిబ్బంది అత్యంత సమయస్ఫూర్తితో వ్యవహరించి, గత మార్చి నెల నుండి తప్పిపోయిన ఒక మూగ, బధిర మహిళను సురక్షితంగా గుర్తించారు. సదరు మహిళను ఆమె తల్లికి భద్రంగా అప్పగించినట్లు చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కె.బి. మురళి ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.......... మే 20, 2026 అర్ధరాత్రి సుమారు 00:30 గంటల సమయంలో చాదర్‌ఘాట్ చమన్ సమీపంలోని సవేరా హోటల్ వద్ద బ్లూకోల్ట్స్ , పెట్రోలింగ్ సిబ్బంది అయిన పి.సి-4759 జె. విజయ్ కుమార్ (BC-I), పి.సి-1674 సి. వెంకటేష్ (PV-I), ఏఆర్ ఉమెన్ పి.సి-13001 మంజు భార్గవిలు విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో వారికి ఒంటరిగా, దిక్కుతోచని స్థితిలో ఉన్న సుమలత (33) అనే మహిళ కనిపించింది. ఆమె మాట్లాడలేకపోవడం, వినికిడి లోపం కలిగి ఉండటంతో పెట్రోలింగ్ సిబ్బంది ఓపికగా ఆమె వివరాలను సేకరించి, అంతర్గత పోలీస్ నెట్‌వర్క్ ద్వారా తనిఖీ చేశారు. ఈ విచారణలో సదరు మహిళ గత మార్చి నెల నుండి హయాత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి నుండి తప్పిపోయిందని, ఆమెపై అక్కడ ఇప్పటికే 'వుమెన్ మిస్సింగ్' కేసు నమోదై ఉన్నట్లు తేలింది. సమాచారం అందిన వెంటనే చాదర్‌ఘాట్ పోలీసులు హయాత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అనంతరం చదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో సదరు మహిళను ఆమె తల్లికి సురక్షితంగా, భద్రంగా అప్పగించారు. అపహరణ లేదా ప్రమాదాల బారిన పడకుండా రాత్రి సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి, మహిళను రక్షించిన పెట్రోలింగ్ సిబ్బందిని ఎస్.హెచ్.ఓ అభినందించారు.

# కళ్ళు పోతున్నాయి

### నరకంగా మారిన రాత్రి ప్రయాణం
### ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు
### సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు
### ఇంతకు సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా
### ప్రతి ఊళ్ళో సీసీ కెమెరాలు నిఘాలో ఉన్నాయా లేవా? పరీక్షిస్తున్నారా లేదా



**ములుగు జిల్లా ప్రతినిధి మే 20( పీపుల్స్ న్యూస్ ):**రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయి కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు. నియంత్రణ జాడ ఎక్కడ లేదు.గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టుదలతో చదివితే ప్రగతి బాటలో నిలుస్తాం

### పుట్టిన ఊరుకు పేరు తీసుకురావాలి
### గౌడ విద్యార్థులు ఉన్నతా స్థాయి లోఉండాలి.
### సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ పులి నర్సయ్య గౌడ్
### దీనికి ముఖ్యఅతిథిగా తాడ్వాయి ఎస్సై కొయ్యడ జగదీష్ గౌడ్










**ములుగు జిల్లా ప్రతినిధి మే 20(పీపుల్స్ న్యూస్)**కల్లు గీత కార్మిక సంఘం తాడ్వాయి మండలకమిటీ ఆధ్వర్యంలో టెన్త్ ఇంటర్ మెరిట్ విద్యార్థుల కు ఆత్మీయ సన్మానం మెమోంటోస్ అందచేత తాడ్వాయి మండలంలోని కాటాపూర్ నార్లపూర్ వెంగ్లాపూర్ తాడ్వాయి గ్రామాలలో టెన్త్ ఇంటర్ మెరిట్ సాధించిన గౌడ విద్యార్థులను కల్లు గీత కార్మిక సంఘం తాడ్వాయి మండల కమిటీ అధ్యక్షులు గండు సదయ్య గౌడ్ మండలకార్యదర్శితిర్రి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై కొయ్యడ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలు వాలని అన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదని ఎవరు దోచుకోలేనిది కేవలం చదివేనని అన్నారు. పట్టుదలతో చదువుకొని పుట్టిన ఊరు పేరు నిలబెట్టాలని ఎవరిపై ఆధారపడకుండా నిలబడాలని కష్టపడి చదువుతూనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు.అనంతరం మెరిట్ సాధించిన 12 మందిగౌడ విద్యార్థులకు ఆత్మీయపురస్కార సన్మానం చేయడం జరిగింది.కార్యక్రమం అనంతరం సంఘం ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ జగదీశ్ గౌడ్ గారిని ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కల్లు గీత కార్మిక సంఘం .జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్య నారాయణ గౌడ్ కాటాపూర్ ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు గౌడ్. మాజీ సర్పంచ్ పులి నరసయ్య గౌడ్ పులి రవి గౌడ్ పాలకుర్తి మధు గౌడ్ ఉద్యోగుల విభాగంనాయకులు గుండు శివశంకర్ గౌడ్ వార్డెల్లి వెంకన్న గౌడ్ సాంబయ్య గౌడ్ పసునూటి రాజు గౌడ్ తో పాటు 30 మంది గౌడ నాయకులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఫార్మసీలకు వ్యతిరేకంగా మెడికల్ షాపుల బంద్ స్వచ్ఛందం!







**బాలానగర్ మే 21 ( పీపుల్స్ న్యూస్):**ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (AIOCD) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం (మే 20న) నిర్వహించిన ఒక రోజు మెడికల్ షాప్స్ బంద్ బాలానగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్ ఫార్మసీల విధానాన్ని నిరసిస్తూ వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల సాంప్రదాయ రిటైల్ ఔషధ రంగానికి జరుగుతున్న భారీ నష్టాలను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్ వేదికలపై నిషేధిత డ్రగ్స్ (మందులు) విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (DCA) ఎప్పుడో నిషేధించిన మందులు కూడా ఆన్‌లైన్‌లో సులభంగా లభిస్తున్నాయని, ఇలాంటి అక్రమ విక్రయాలను ప్రభుత్వం వెంటనే అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బంద్ నేపథ్యంలో మేడ్చల్ జిల్లా కమిటీ ప్రతినిధులు కోశాధికారి నాగరాజు నేతృత్వంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బంద్ ఉద్దేశాలను, నిరసన వివరాలను ఆయనకు క్షుణ్ణంగా వివరించారు. ఈ ప్రతిపాదన లపై సానుకూలంగా స్పందించిన సీఐ నర్సింహా రాజు.. అత్యవసర వైద్య సేవల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో నిరసనలు తెలపాలని అసోసియేషన్ ప్రతినిధులకు సూచించారు.

ఈ నిరసన కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షుడు వి. శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం శ్రీనివాస్, కైసేర్, సభ్యులు వెంకట్, వెంకటేష్, బాలానగర్ ఔషధ వ్యాపారులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ పీ రోడ్డు లో ఘనంగా మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు

### -- బస్తీ నాయకుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు



**బాలానగర్ మే 21 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్‌లో మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు జన్మదిన వేడుకలు అభిమానులు, స్థానిక నాయకుల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అశోక్ చారి ప్రత్యేకంగా తూము పుల్లారావును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు గురువారం ఎలాంటి ఆర్భాటాలు, హంగులు, ప్రచారాలు ఇష్టం ఉండవని తూము ఎల్లారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అశోక్ చారి స్థానికులు కూడా తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ, "ఎల్లారావు కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో ఏ సమస్య చెప్పినా వెంటనే స్పందించి పరిష్కారం చూపేవారని, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు. ఆర్భాటాలకు దూరంగా ఉండే మనిషి" అంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మాజీ జాయింట్ సెక్రటరీ జగదీష్ తదితరులు పాల్గొని తూము ఎల్లారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నకిలీ నంబర్ ప్లేట్ వాడుతున్న వ్యక్తి అరెస్ట్


ORIGINAL VEHICLE No.AP11AA6077 FAKE VEHCILE No. AP11AA6077 (CASE IS UNDER INVESTIGATION/ ACTUAL NUMBER TO BE ASCERETAINED)

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మే 20 (పీపుల్స్ న్యూస్) :** ట్రాఫిక్ చలానాల జరిమానాల నుంచి తప్పించుకోవడానికి నకిలీ నంబర్ ప్లేట్‌ను ఉపయోగిస్తున్న ఓ నిందితుడిని హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్, బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో పట్టుకున్నారు. నిందితుడిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ డి. జోయల్ డెవిస్, ఒక ప్రకటనలో తెలిపారు.వివరాల ప్రకారం..... మల్లేపల్లిలోని గోకుల్‌నగర్‌కు చెందిన గైక్వాడ్ నవనాథ్ (40) అనే వ్యక్తి తన హీరో ప్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనానికి ప్రభుత్వ నిబంధనలను, ట్రాఫిక్ పోలీసులను తప్పుదోవ పట్టించాలనే ఉద్దేశంతో ఏపీ 11ఎఎ6077 అనే నకిలీ నంబర్ ప్లేట్‌ను అమర్చాడు. ఈ నకిలీ నంబర్‌తో అతను అనేక ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడ్డాడు. నిజానికి ఆ నంబర్ రాజేంద్రనగర్ లక్ష్మిగూడకు చెందిన విక్కీ పాశ్వాన్ అనే వ్యక్తి యొక్క హోండా షైన్ వాహనానికి చెందింది. నిందితుడు చేసిన తప్పులకు గాను, అసలైన వాహన యజమాని విక్కీ పాశ్వాన్ పేరిట తప్పుడు చలానాలు జనరేట్ అయ్యాయి.ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై మోటార్ వాహనాల చట్టం సెక్షన్ కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. నిందితుడికి నోటీసులు జారీ చేశారు. నిందితుడు వాడుతున్న వాహనం యొక్క అసలు నంబర్ ఏమిటో కనుగొనడానికి ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది.

# అపస్మారక స్థితిలో పడి ఉన్న వ్యక్తి కుటుంబ సభ్యులకు అప్పగింత





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో మే 20 (పీపుల్స్ న్యూస్) :** అపస్మారక స్థితిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై పడి ఉన్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... టీఎస్ఐఐసీ కాలనీ రోడ్డు పక్కన ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం తక్షణ వైద్యం కొరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు. పేషెంట్ యొక్క ఫోటోను పోలీసు సిబ్బంది సోషల్ మీడియా నందు, జీడిమెట్ల సిటిజన్స్ గ్రూపు నందు, వివిధ వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా ప్లాట్ఫారం నందు ప్రచారం చేయగా, ఒక గంట కాల వ్యవధిలో వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరింది. కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బందితో కలిసి పేషంటుకు మెరుగైన వైద్యం కోసం ఇంక్యుబేషన్ నందు చేర్చారు. కుటుంబ సభ్యులు పోలీసు వారి తక్షణ సహాయానికి వారి సేవలకుధన్యవాదములు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ కార్మిక సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా ఐతరాజు సిద్దు నియామకం

**మే 20( నల్గొండ జిల్లా ):**భారతీయ జనతా పార్టీ కార్మిక సెల్ నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా ఐతరాజు సిద్దు నియామకం కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ శ్రీ అందె శ్రీనివాస్ గారు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నల్లగొండ జిల్లా కార్మిక సెల్ జిల్లా అధ్యక్షునిగా ఐతరాజు సిద్దు గారిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది జిల్లాలోని కార్మికుల సమస్యల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు పాల్గొన్నారు

# మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారిని కలిసిన ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి

**వికారాబాద్ మే 21 పరిగి డివిజన్**పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన భూసేకరణ పనుల విషయమై పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈరోజు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ని కోరారు. గత ఫిబ్రవరి నెలలో పరిగి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ అనుమతులు త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే.నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సి.ఎస్ గారు,సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

# ఇటిక్యాల గ్రామ హనుమన్ దేవాలయ కమిటీ అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి

**రాయికల్ మే 20:** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన హనుమాన్ దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. అధ్యక్షులుగా బద్దం మహేందర్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తమ్మటి నరేష్, ప్రధాన కార్యదర్శి సామల్ల మహేష్ కోశాధికారి జవ్వాజీ నర్సయ్య, సంయుక్త కార్యదర్శి పాలెపు దశ కుమార్, సలహాదారులుగా కొల్లూరి వేణు, కొడిమ్యాల లింగమూర్తి, దండ వేణి గంగారాజం,కంటే నాగభూషణ్,నేతుల సోమయ్య, బొమ్మన ముత్తయ్య ,గుండా ఆనంద్ లను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరితో కలిసిమెలిసి దేవాలయ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని, ఆయన అన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి


**మహేశ్వరం ప్రతినిధి :**.మాజీ మంత్రి వర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్, మీర్‌పేట్, ప్రాంతాలలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ని కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలపై అధిక భారం పడుతున్న ప్రాపర్టీ టాక్స్‌లను తగ్గించాలని కోరారు. అలాగే బడంగ్‌పేట్ ప్రాంతంలో 33 కేవీ హై టెన్షన్ లైన్ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించేలా వత్తిడి తెస్తున్నాం









**సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్ ,మే 20 (పీపుల్స్ న్యూస్) :** పేద ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అమలుకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించేలా వత్తిడి తెస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ మున్సిపల్ డివిజన్లకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పద్మారావు గౌడ్ బుధవారం సితాఫలమండీ లోని టీ.ఆర్.టీ. క్వార్టర్స్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దామని ప్రతీ ఇంటికీ వివిధ సంక్షేమ పథకాలను అందించగాలిగామని, అన్ని వర్గాలకు చెందిన వారికీ ప్రయోజనం చేకూర్చ గలిగామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు తమ హామీలను నెరవేర్చి ప్రజలకు మేలు కలిగించాలని డిమాండు చేశారు. మారేడుపల్లి మండలానికి చెందిన 81 మందికి కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను (మొత్తం సుమారు రూ.81 లక్షల విలువ జేసే చెక్కులను) ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అందించారు.ఈ కార్యక్రమంలో మారేడుపల్లి తాసిల్దార్ అస్మతుల్లా ఖాన్, తాజా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# రేగుల గడ్డలో ఉచిత మెడికల్ క్యాంప్ -- సర్పంచ్ ధనావత్ కిషోర్ నాయక్, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతిక ఆధ్వర్యంలో ప్రారంభం



**నిడమనూరు** మండలం రేగుల గడ్డలో ఉచిత మెగా వైద్య శిబిరం.. సర్పంచ్ ధనావత్ కిషోర్ నాయక్, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతిక ప్రారంభం రేగుల గడ్డ, నిడమనూరు మండలం, మే 20 (నమస్తే న్యూస్): రేగుల గడ్డ గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను సర్పంచ్ ధనావత్ కిషోర్ నాయక్ గారు, ఎంఎల్‌హెచ్‌పి జ్యోతిక గారు కలిసి ప్రారంభించారు. గ్రామంలోని నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సర్పంచ్ ధనావత్ కిషోర్ నాయక్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజల ఆరోగ్యమే మా ప్రభుత్వ ధ్యేయం. డబ్బులు లేక వైద్యానికి దూరమవుతున్న పేదల కోసం గ్రామంలోనే ఈ క్యాంప్ పెట్టాం. ఎంఎల్‌హెచ్‌పి జ్యోతిక గారు, వైద్య సిబ్బంది సహకారంతో బీపీ, షుగర్, కంటి పరీక్షలు ఉచితంగా చేస్తున్నాం. ప్రతి 3 నెలలకు ఒకసారి ఇలాంటి క్యాంప్ నిర్వహిస్తాం" అని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి జ్యోతిక మాట్లాడుతూ.. "ఈ క్యాంప్‌లో బీపీ, షుగర్, హిమోగ్లోబిన్, ఈసీజీ, కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇస్తున్నాం. గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలు చేసి పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్నాం. రోగాన్ని ముందుగా గుర్తిస్తే ప్రాణాపాయం తప్పుతుంది" అని సూచించారు.ఈ రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 102 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్‌తో బాధపడుతున్న 25 మందిని గుర్తించి మందులు అందజేశారు. 15 మందికి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లంపల్లి శ్రీను వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కన్నేకల్ లో శ్రీ రాజేశ్వరి భజన బృందం నూతనంగా ప్రారంభం- అధ్యక్షురాలుగా AAPC చైర్మన్ మారేపల్లి లక్ష్మిరెడ్డి

**కన్నేకల్ లో శ్రీ రాజేశ్వరి భజన బృందం నూతనంగా ప్రారంభం అధ్యక్షురాలుగా ఏఏపీసీ చైర్మన్ మారేపల్లి లక్ష్మి కోలాటం పంతులు రాజేశ్వరి.**





**నల్లగొండ** జిల్లా మాడుగుల పల్లి మండలం కన్నెకల్ గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో "శ్రీ రాజేశ్వరి భజన బృందం" శుక్రవారం నూతనంగా ఏర్పాటయింది. గ్రామంలోని శివాలయంలో జరిగిన కార్యక్రమంలో మారేపల్లి లక్ష్మీ గారిని బృంద అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగాఎన్నుకోనారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో కలిసి అధ్యక్షురాలు లక్ష్మీ గారు బృందం భజన కీర్తనలు అలపించారు. సుమారు 20 మంది మహిళా సభ్యులు" ఎర్ర చీరలు ధరించి" చేతిలో చిడతలతో భజన పాటలు. కోలాటం ప్రదర్శించారు. చిన్నారులు కూడా సాంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధ్యక్షురాలు మారేపల్లి లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ.....గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడం. మహిళలను భక్తి మార్గంలో ఐక్యం చేయడమే నా మా బృందం ముఖ్య ఉద్దేశం. ప్రతి మంగళవారం ప్రతి శుక్రవారం.సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు శివాలయంలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తాం.ఏకాదశి పౌర్ణమి కార్తీక మాసం ప్రత్యేక పూజలు నిర్వహించి భజన కార్యక్రమాలు చేపడతాం. గ్రామంలో మహిళ లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.కోలాటం పంతులు మాట్లాడుతూ... కోలాటం మన సంస్కృతి ఆడపిల్లలకు చిన్నప్పటి నుండి నేర్పిస్తే సాంప్రదాయాలు నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆలయ కమిటీ పెద్దలు మహిళా సంఘం నాయకు రాలు హాజరై నూతన కార్యవర్గాన్ని శాలువాతో సన్మానించరు. భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణతో కార్యక్రమం ముగిసింది.

# రౌటసంకెపల్లిలో 'కొమురంభీం స్ఫూర్తి గ్రామోత్సవం విజయవంతం చేయండి - ఆదివాసి నాయకులు

**మే 29న గవర్నర్ రాక: పోస్టర్లు ఆవిష్కరణ**



**తిర్యాణి:** కొమురంభీం, ఎడ్ల కొండు జన్మస్థలమైన రౌటసంకెపల్లి గ్రామాన్ని దత్తత తీసుకున్న రాయపూడి ఆశాలత కుమారుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఈ నెల 29, గురువారం 'కొమురంభీం స్ఫూర్తి గ్రామోత్సవం-2026' నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. బుధవారం తిర్యాణి మండల కేంద్రంలో గ్రామోత్సవ చైర్మన్ మడావి గుణవంతరావు, కొమురంభీం కుటుంబ సభ్యుడు కొమురం వెంకటేష్, గిరిజన నాయకులు పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు.ప్రతి గ్రామ పంచాయతీ నుంచి సర్పంచులు జన సమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సర్మిడి కుర్సెంగ మోతీరాం,గిన్నేదారి సర్మిడి తాను,గడలపల్లి, చింతపల్లి, గిన్నేదారి సర్పంచులు శంకరమ్మ, కృష్ణ, నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నైతం రామచందర్, మాజీ జెడ్పీటీసీ చంద్రశేఖర్, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి భగవంతరావు, గిరిజన సంఘాల నాయకులు మడావి నర్సింగ్ రావు, కాంగ్రెస్ నాయకులు అంకం గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై రఘురామ ఫైర్



**పశ్చిమగోదావరి జిల్లా, మే 20 :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు.పాస్టర్ అభినయ్ దర్షన్‌పై విమర్శలు..పాస్టర్ అభినయ్ దర్షన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ (ఞఖతీవశ్రీశ్రీఖ ఎఱయఖఎ ాతీఖయఖః) దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు.సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు..'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

# దేశానికే ఆదర్శంగా 'ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్' - సరికొత్త యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిన మంత్రి లోకేశ్

**అమరావతి :** దేశానికే ఆదర్శంగా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సరికొత్త యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సొంత బిడ్డల్లా భావించి, నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ సాధనపై అధికారులు, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో దృష్టి సారించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన పబ్లిక్ స్కూల్ విద్యా విధానాన్ని తీసుకురావడానికి క్షేత్రస్థాయి వాస్తవాల ఆధారంగా విద్యాశాఖలో భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. సాంకేతికతతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో మంత్రి నారా లోకేశ్ డీఈవోలు, ఈపీసీలతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి అత్యుత్తమ బోధనా పద్ధతులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కట్టుబ డి ఉందని లోకేశ్ ప్రకటించారు. ఇందులో భాగంగానే మన ఉపాధ్యాయులను విదేశాలకు పంపి, అక్కడ అధ్యయనం చేసిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తామని వెల్లడించారు. ఓపెన్ మార్కెట్‌తో పోటీపడేలా విద్యావ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. గతంలో విద్యాశాఖలో కనీస డేటా బేస్, విజిబిలిటీ లేని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఈ లోపాన్ని సవరిస్తూ, పక్కా సమాచారంతో కూడిన డ్యాష్ బోర్డును సిద్ధం చేశామని దీని ఆధారంగానే డీఈవోలు, ఏపీసీలు భవిష్యత్ కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఈ డ్యాష్ బోర్డు యాక్సెస్‌ను



ప్రజలకు కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. దేశానికే ఆదర్శంగా 'ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్' ప్రతి స్కూల్లో 10 శాతం అడ్మిషన్లు పెరగాలి : రాష్ట్రవ్యాప్తంగా దాదాపు లక్ష మంది వరకు ఉన్న డ్రాపౌట్స్, స్కూళ్లలో ఎన్నడూ నమోదుకాని (నెవర్ ఎన్‌రోల్డ్) పిల్లలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేశ్ స్పష్టం చేశారు. ఏ ఒక్క బిడ్డ కూడా పొలం పనులకు వెళ్లకుండా, పాఠశాల ముంగిట ఉండేలా ప్రాపర్ ట్రాకింగ్ మెకానిజం ఏర్పాటు చేయాలని, ప్రతి స్కూల్లో కనీసం 10 శాతం అడ్మిషన్లు పెంచాలని లక్ష్యంగా నిర్దేశించారు. గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (+ఖీూచీ)ని విద్యాశాఖలో ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. 9వ తరగతి విద్యార్థులకు క్లిక్కర్ టెక్నాలజీ, క్రోమ్ బుక్స్ అందించబోతున్నామని వెల్లడించారు. విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుల కోసం త్వరలోనే పాల్ (ూూూ), ఏఐ బేస్డ్ లెర్నింగ్, ఏఐ ట్యూటర్ వంటి అధునాతన సాంకేతికతలను ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా 'స్టార్ రేటింగ్' విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు లీక్ ప్రూఫ్ బిల్డింగ్, తాగునీరు, టాయిలెట్లు, బెంచీలు కచ్చితంగా ఉండాలని, ఇందుకోసం దాలభ్యత ఆధారంగా 'స్టార్ రేటింగ్' విధానాన్ని తల సహకారం కూడా తీసుకోవాలన్నారు. కడప మోడల్ తరహాలోనే రాబోయే రెండేళ్లలో రాష్ట్రమంతటా 'స్మార్ట్ కిచెన్' వ్యవస్థను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని నిడమర్రు స్కూలును ఇంటర్నేషనల్ స్కూల్‌గా తీర్చిదిద్దడం వల్ల అక్కడ 'నో అడ్మిషన్' బోర్డు పెట్టే పరిస్థితికి చేరుకున్నామని మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. అమెరికా కాన్సెప్ట్ తరహాలో ప్రతి జిల్లాలో ఒక పాఠశాలను మోడల్ స్కూల్‌గా మార్చాలని, ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచాలని అధికారులను కోరారు.ప్రతి శనివారం విద్యార్థులకు నైతిక విలువలు : ఉపాధ్యాయులు కేవలం బోధనపైనే దృష్టి పెట్టేలా, పరిపాలనా బాధ్యతలను అధికారులు చూసుకునేలా సంస్కరణలు తెచ్చామన్నారు. 'లీప్ యాప్' ద్వారా పారదర్శకమైన పనితీరును పర్యవేక్షిస్తామన్నారు. సాంకేతికతతో పాటు సమాజంలో మార్పు కోసం చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతి శనివారం విద్యార్థులకు నైతిక విలువలు, జెండర్ సెన్సిటివిటీ బోధిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల డీఈవోలతో మంత్రి క్షేత్రస్థాయి సమీక్ష జరిపారు. విశాఖ జిల్లాలో అత్యధికంగా 12 శాతం డ్రాపౌట్స్ ఉండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, అర్బన్ అడ్మిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆర్ జేడీ, డీఈవోలను ఆదేశించారు. కృష్ణా జిల్లాలోని పెనమలూరు, గుడివాడ, మచిలీపట్నంలో ఉపాధ్యాయ ఎన్‌రోల్‌మెంట్ తక్కువగా ఉన్న ప్రాంతాలపై నిఘా పెట్టాలన్నారు.రాష్ట్రంలో పదో తరగతి ఫలితాల సాధనలో శ్రీకాకుళం 14వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరడం, గుంటూరు, కడప, తిరుపతి జిల్లాల్లో విద్యార్థులు భారీగా మార్కులు సాధించడంపై మంత్రి అభినందనలు తెలిపారు. హెచ్‌ఆర్‌డీ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ, గత రెండేళ్లలో విద్యాశాఖలో ఊహించని సంస్కరణలు వచ్చాయని, ఇప్పుడు ఈ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తూ (కన్సాలిడేషన్) నిర్దేశిత లక్ష్యాలను నిర్విరామంగా చేరుకుంటామని స్పష్టం చేశారు.

# తిరుమలలో పెరిగిన రద్దీ - శ్రీవారి దర్శనానికి 3 కి.మీ. మేర బారులు తీరిన భక్తులు

**తిరుపతి :** వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్లు నిండిపోయి క్యూలైన్ గోగర్భం డ్యాం వరకు సాగింది. దాదాపు 3 కిలోమీటర్ల మేర భక్తులు బారులు తీరారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులు భక్తులకు వేగంగా దర్శనం కల్పిస్తున్నారు.వేసవి సెలవుల నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. రద్దీ భారీగా పెరగడంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2, నారాయణగిరి షెడ్‌లు పూర్తి గా నిండిపోయి రింగ్? రోడ్‌లోని గోగర్భం డ్యాం వరకు భక్తులు వేచి ఉన్నారు. దాదాపు 3 కిలోమీటర్ల మేర క్యూలైన్‌లో బారులు తీరారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో పర్యవేక్షణ: ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసరాల్లో



నెలకొన్న పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా శ్రీవారి దర్శనం వేగంగా చేయిస్తున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగు నీరు, పాలు, అన్నప్రసాదాలను శ్రీవారి సేవకుల సాయంతో నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రముఖుల శ్రీవారి దర్శనం: మంగళవారం శ్రీవారిని మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయ కున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయానికి చేరుకున్న నిప్పుల కుంపటిలా రాష్ట్రం - పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు భానుడి భగభగలతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారుతోంది. ఈ రోజు(బుధవారం) ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్న(మంగకాపాడేందుకు వైద్య ఆరోగ్య శసురేష్ కుమార్ స్పష్టం చేశారు.పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయిం చారు. తెల్లవారుజామున తోమాలసే వలో, ఉదయం వీఐపీ బ్రేక్‌లో కర్ణాటక ఉపము ఖ్యమంత్రి డీకే శివకుమార్, వీఐపీ బ్రేక్‌లో రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, ఒంగోలు ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు శ్రీవారిని దర్శిం చుకున్నారు.అలిపిరి మెట్ల మార్గంలో భారీ కొండచిలువ: కొండచిలువను భక్తులు గుర్తించి సమాచారం ఇవ్వగా, వెంటనే అక్కడికి చేరుకున్న టీటీడీ అటవీ ఉద్యోగి భాస్కర్‌నాయుడు దాన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. అనంతరం అవ్వాచారి కోనలో సురక్షితంగా విడిచిపెట్టారు.

# కుప్పంలో తాటి ముంజలు ఆస్వాదించిన సీఎం దంపతులు



**చిత్తూరు, మే 20 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి గ్రామీణ జీవనశైలికి, సామాన్య ప్రజలకు తాము ఎంత దగ్గరో నిరూపించే ఒక అరుదైన క్షణాన్ని పంచుకున్నారు. ఈరోజు (బుధవారం) సీఎం దంపతులు కుప్పంకు బయలుదేరారు. ఈ క్రమంలో రహదారి పక్కన తాటి ముంజలు అమ్ముతున్న ఒక పేద కార్మికుడి వద్ద సీఎం దంపతుల వాహనం ఆగింది. వారు స్వయంగా వాహనం దిగి, ఆ కార్మికుడి వద్ద తాటి ముంజలను కొనుగోలు చేయడమే కాకుండా, ఆయనతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ విషయాన్ని సీఎం తన సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'కల్తీ లేదు... కార్బైడ్ లేదు.. పురుగు మందుల గోల లేదు.. మా కుప్పం ప్రజల మనసుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటి ముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.తాటి ముంజలు అమ్మే వ్యక్తి కుటుంబ పరిస్థితులు, వ్యాపారం, యోగక్షేమాల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దకు వచ్చి సాదాసీదాగా మాట్లాడటంతో ఆ కార్మికుడు ఆనందంలో మునిగిపోయాడు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రజల కష్టం, వారి జీవన విధానం, సహజసిద్ధమైన ఆహారాల ప్రాధాన్యం గురించి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీఎం దంపతులు చూపిన ఈ నిరాడంబరత, అప్యాయతలను అక్కడున్న స్థానికులు ఎంతో ప్రశంసించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రవాసాంధ్రుల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోంది


**అమరావతి, మే 20 :** ప్రవాసాంధ్రుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. (బుధవారం) ఏపీ ఎన్‌ఆర్టీ భవన్‌లో మంత్రి కొండపల్లితో తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై సలహా కమిటీ సమావేశమైంది. ఏపీలో అమలవుతున్న ఉత్తమ ఎన్నారై పద్ధతులు, సంక్షేమ కార్యక్రమాల అధ్యయనం కోసం ఏపీలో తెలంగాణ కమిటీ పర్యటిస్తోంది. గల్ఫ్ వలసదారులు, విదేశీ కార్మికుల సంక్షేమంపై ఏపీలో అమలవుతున్న పద్ధతులపై తెలంగాణ కమిటీ అధ్యయనం చేస్తోంది.క్షేత్రస్థాయిలో ప్రవాసాంధ్రులకు ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సేవలు, అత్యవసర సహాయక చర్యలను తెలంగాణ బృందం పరిశీలించింది. విదేశాల్లో ఇబ్బందులు పడుతున్న వలస కార్మికుల సమస్యలు, నకిలీ ఏజెంట్లపై ఏపీ పోలీస్ ఎన్నారై సెల్ తీసుకుంటున్న చట్టపరమైన



చర్యలపై చర్చించారు. గల్ఫ్ వలసదారుల భద్రత, బీమా సౌకర్యాలు, స్వదేశానికి తిరిగి వచ్చిన వారి కోసం అమలు చేస్తున్న పునరావాస పథకాలపై అధికారులను అడిగి తెలంగాణ సభ్యులు తెలుసుకున్నారు. ఎన్నారై ఇవ్వనున్నారు. మంత్రి కొండపల్లితో జరిపిన చర్చల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ బీఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, ?రూరల్ ఎమ్మెల్యే రేకుల భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు

**పిడుగురాళ్ల:** భానుడి భగభగలతో రాష్ట్రం నిప్పుల కుంపటిలా మారుతోంది. బుధవారం) ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్న(మంగళవారం) పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 45.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో 44.9, కృష్ణా జిల్లా కంకిపాడులో 44.5 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 23 జిల్లాల్లోని 233 మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలానే ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.రాష్ట్ర



ప్రభుత్వం అప్రమత్తం: రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాబోయే 7 రోజుల పాటు అన్ని పట్టణ స్థానిక సంస్థలు అత్యవసర వాతావరణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించింది. పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఈ మేరకు మున్సిపల్ కమిషనర్లకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముఖ్యంగా మధ్య, ఉత్తర కోస్తా జిల్లాల అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 26 వరకు వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎండల బారిన పడే ప్రమాదం ఉన్న ప్రజలను రక్షించడానికి, పౌర సేవలకు అంతరాయం కలగకుండా చూడడానికి వడదెబ్బ మరణాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మైకులు, సోషల్ మీడియా, వార్డు సచివాలయాలు, మున్సిపల్ వాహనాలు, మీడియా, ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డుల ద్వారా వడగాల్పుల హెచ్చరికలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.తాగునీటి కియోస్క్‌లు, నీడ ఏర్పాట్లు: బస్టాండ్లు, మార్కెట్లు, కార్మికులు కూడే ప్రాంతాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, అన్నక్యాంటీన్లు ఇతర బహిరంగ ప్రదేశాలలో తాగునీటి సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకోసం తాత్కాలిక వాటర్ కియోస్క్‌లు, అవసరమైన చోట చల్లని నీడ ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు, బహిరంగ ప్రదేశాల్లో పని చేసే శ్రామికులు, వీధి వ్యాపారులు, నిరాశ్రయులు, వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయి పర్యవేక్షణ బృందాలను అందుబాటులో ఉంచాలన్నారు.ఎండలు ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో మున్సిపాలిటీకి సంబంధించిన బహిరంగ పనులను క్రమబద్ధీకరించాలని, పారిశుద్ధ్య సేవలు, తాగునీటి సరఫరా, నీటి నాణ్యత పరిశీలన నిరంతరం కొనసాగేలా చూడాలన్నారు. అత్యవసర సేవలు, ఫిర్యాదుల స్వీకరణ కోసం కంట్రోల్ రూమ్‌లను నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిస్థితి తీవ్రతను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్లు అంతా క్షేత్రస్థాయి ఏర్పాట్లను ప్రతిరోజూ స్వయంగా పర్యవేక్షించాలని ఎస్. సురేష్ కుమార్ స్పష్టం చేశారు.

# దేశీయ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాం: మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి, మే 20 :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు విదేశీ ప్రయాణాలు తగ్గించి.. దేశీయ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. ఇంధన పొదుపుతో పాటు విదేశీ ప్రయాణాలు తగ్గించాలని ప్రధాని కోరారని పేర్కొన్నారు. (బుధవారం) ఏపీ సచివాలయం వేదికగా మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడారు. టూరిజం విషయంలో బయటదేశాలకు వేళ్లేవారు ఎక్కువని.. మన దేశానికి వచ్చేవారు తక్కువని చెప్పుకొచ్చారు.



దీని వల్ల విదేశీ మారక ద్రవ్యం ఖర్చుయిపోతుదని అన్నారు. దీంతో హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే క్యాంపెయిన్‌ను చేయాలని తాము నిర్ణయించామని తెలిపారు.ఏడాది పాటు ఈ నినాదంతో పనిచేయాలని నిర్ణయించామని.. ఈ విషయంపై టూరిజం స్టేక్ హోల్డర్స్ అందరితో మాట్లాడామని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మనకు డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం తిరుపతి వంటి పర్యాటక ప్రాంతాలపై చాలామంది ఆసక్తి కనపరుస్తారని వెల్లడించారు. గ్రాండ్ క్యానియన్, అరకు లాంటివి ఉన్నా మన వద్ద అనుకున్నంతగా పర్యాటకులను ఆకర్షించలేకపోతున్నామని చెప్పుకొచ్చారు. మహారాష్ట్ర తర్వాత ఏపీలోని వారే బయట దేశాల్లో ఉన్నారని.. అలాంటి వారిని ఇక్కడకు రావాలని కోరామని అన్నారు. స్టేక్ హోల్డర్స్ అందరూ తమకు కో ఆపరేట్ చేస్తామఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించాలని నిర్ణయించామని అన్నారు.ఏపీకి ఎయిర్ కనెక్టివిటీ చాలా ఉంది..బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్ చేయడంతో ఏపీ, కేంద్రం, సీఎస్ఆర్ సహకారం తీసుకోవాలని నిర్ణయించామని మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. త్రీ డేస్ ఇన్

# వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్.




**అమరావతి:** విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో వైద్య విద్యార్థుల మాస్ కాపీయింగ్ ఘటనపై తుది నివేదికను కమిటీ సిద్ధం చేసింది. వైద్య విద్య వార్షిక పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడిన 21 మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సిఫార్సు చేసింది. నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ చర్యలు తీసుకోనున్నారు.ఏప్రిల్ 2 నుంచి యూజీ మెడికల్, పీజీ మెడికల్, ఆయుష్, డెంటల్ వార్షిక పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కాపీ కొడుతూ పట్టుబడ్డారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు,ం. అయితే, పరీక్షల నేపథ్యంలో 28 మెడికల్, 9 డెంటల్, 7 ఆయుష్ కళాశాలల్లో 540 కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. వాటిని విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు.

## ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు- అది ప్రజాతీర్పునకు వ్యతిరేకం- టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక



తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకే సర్కార్‌కు ఆదిలోనే తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. టీవీకే సర్కార్ ఒకవేళ ఏఐఏడీఎంకే మద్దతు స్వీకరించినా లేదా ఆ పార్టీని మంత్రివర్గంలో చేర్చుకున్నా, తాము వెలుపల నుంచి ఇస్తున్న మద్దతును పునఃసమీక్షించుకోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం హెచ్చరించారు.మంగళవారం తిరువారూర్ జిల్లా తిరుతురైపూండిలో విలేకరులతో మాట్లాడిన షణ్ముగం, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి మాత్రమే విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చామని తెలిపారు. గవర్నర్ పాలన పేరుతో దొడ్డిదారి గుండా బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికే తాము టీవీకేకు అండగా నిలిచామని పేర్కొన్నారు. “108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు ఉంది. అందుకే బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పాలన పేరుతో ఇక్కడ దొడ్డిదారిన పాలన చేయకూడదని మేము భావించాం. తమిళనాట మళ్లీ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతోనే మేము విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చాం” అని అన్నారు.“తమిళనాడులో ప్రత్యామ్నాయ పరిపాలన అందిస్తామనే వాగ్దానంతో విజయ్ అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఆల్? ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను ప్రభుత్వంలో భాగం చేయడం సరికాదు. ప్రజలు ఏఐఏడీఎంకే, డీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా టీవీకేకు ఓటు వేశారు. అలాంటి పార్టీల మద్దతును ఇప్పుడు టీవీకే స్వీకరించడం లేదా వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడం అనేది ప్రజా తీర్పునకు, వారి ఆశయానికి పూర్తిగా వ్యతిరేకం.”- పి.షణ్ముగం, సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిఅయితే అధికార పార్టీ ఆ దిశగా అడుగులు వేయదని తాము ఆశిస్తున్నట్లు పి.షణ్ముగం పేర్కొన్నారు. కానీ ఒక వేళ ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవాలనే నిర్ణయమే తీసుకుంటే, తాము ఇస్తున్న మద్దతును సమీక్షించుకోవడానికి వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇక ఏఐఏడీఎంకే అంతర్గత పరిణామాలపై స్పందిస్తూ, ఆ పార్టీలో వర్గ పోరాటాలు కొత్తేమీ కాదని అన్నారు. వాటిని ప్రజల సంక్షేమంతో సంబంధం లేని అంతర్గత విషయాలుగా షణ్ముగం అభివర్ణించారు.ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఎంలు పోటీ చేసి, చెరో రెండేసి స్థానాలను గెలుచుకున్నాయి. మరోవైపు విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, అతిపెద్ద పార్టీగా నిలిచింది. రీతిలో? స్పందించారు. “మేము టీవీకే అయితే మ్యాజిక్ ఫిగర్?కు 10 స్థానాల దూరంలో నిలిచిపోయారు. దీనితో అక్కడ గవర్నర్ పాలన గానీ, మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు గానీ ఉన్నాయనే వార్తలు వచ్చాయి. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే రూమర్స్ కూడా వచ్చాయి. అయితే డీఎంకే కూటమి నుంచి అనూహ్యంగా కాంగ్రెస్ బయటకు వచ్చి విజయ్?కు మద్దతు ఇచ్చింది. తర్వాత సీపీఐ(ఎం), వీకేసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు ఆయను మద్దతు ప్రకటించాయి. దీనితో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇక ఫ్లోర్ టెస్ట్ సమయానికి ఏఐఏడీఎంకే నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కూడా విజయ్‌కు సపోర్ట్ చేయడం గమనార్హం.వీసీకే, ఐయూఎంఎల్?కు ఆహ్వానంమరోవైపు రాష్ట్రమంత్రివర్గంలో చేరాలని తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్? అర్జున బుధవారం వీసీకే, ఐయూఎంఎల్? పార్టీలకు ఆహ్వానం పలికారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు పరస్పరం చేతులు కలిపి, టీవీకే సర్కార్ ఏర్పడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్? తన మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని ఆశిస్తున్నారని, వామపక్ష పార్టీలను కూడా తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని అధవ్ అర్జున పరోక్షంగా సూచించారు.

మంత్రివర్గంలో చేరికపై ఆలోచిస్తాం!మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో చేరాలంటూ టీవీకే నేత అధవ్? అర్జున ఇచ్చిన ఆహ్వానంపై, వీసీకే అధ్యక్షుడు థోల్? తిరుమావలవన్ తనదైన రీతిలో? స్పందించారు. “మేము టీవీకే ఆహ్వానాన్ని గౌరవిస్తున్నాం. మేము ప్రస్తుతం డీఎంకే కూటమిలోనే ఉన్నాం. అయితే మా పార్టీ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగినప్పుడు, చాలా మంది మంత్రివర్గంలో భాగం కావాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేము పార్టీ కార్యకర్తలతో కూడా చర్చించి, మా నిర్ణయాన్ని ప్రకటిస్తాం” అని అన్నారు.

## పెరగనున్న సుప్రీం కోర్టు జడ్జిల సంఖ్య



**న్యూ ఢిల్లీ :** భారతీయ న్యాయ వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. దీనికి అనుగుణంగా సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుకునేందుకు భారత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీ ంకోర్టు (జడ్జీల సంఖ్య) సవరణ చట్టం--202 6కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపా రు. దీని ప్రకారం.. ప్రస్తుతం ఉన్న 34 మంది సుప్రీం జడ్జీల సంఖ్య ఇకపై 38కి పెరగను ంది.ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి ఆర్జున్ రామ్ మేఘవాల్ ఆదివారం వెల్లడిం చారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ ప్రతిపా దనను ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకు న్నట్లు అర్జున్ రామ్ తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన తెలిపారు. సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచాలంటూ పార్లమెంట్ రూపొందించిన సవరణ చట్టానికి ఈ నెల 5న మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేశారు. అనంతరం రాష్ట్రపతికి పంపగా ఆమె ఆమోదించారు. జడ్జీల సంఖ్య పెంపు నిర్ణయంపై లాయర్లు, ఇతర జడ్జీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీంకోర్టులో కేసులు పేరుకుపోతున్న నేపథ్యంలో జడ్జీల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య పెంచడం మంచిదన్నారు. అలాగే, కేసుల పరిష్కారానికి వీలుగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అని అభిప్రాయ పడుతున్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సీనియర్ లాయర్ వికాస్ సింగ్ మాట్లాడుతూ.. ఈ డిమాండ్ ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా ఈ సంఖ్య

## మహిళలకు ఉచిత ప్రయాణం, ఉద్యోగులకు పే కమిషన్.. బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు




**పశ్చిమ బెంగాల్ :**
పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై నిర్ణయం తీసుకు ంది. కోల్‌కతాలో సోమవారం సీఎం సువేందు అధికారి ఆధ్వర్యంలో రెండోసారి క్యాబినెట్ భేటీ జరిగింది. జూన్ 1వ తేదీ నుంచి పలు పథకాల అమలు చేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. క్యాబినెట్ భేటీలో ప్రధానంగా ఐదు కీలక అంశాలపై చర్చ జరిపి, ఆమోదం తెలిపారు .జూన్ 1వ తేదీ నుంచి ‘అన్నపూర్ణ’ పథకం అమలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది ( ఈ పథకం కింద అర్హులైన మహిళలకు నెలకు రూ.3,000 ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే, ప్రభుత్వ బస్సుల్లో మహిళలకు జూన్ 1వ తేదీ నుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తారు. ఇక, ప్రభుత్వ ఉద్యోగుల కోసం 7వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఇక ఆరోగ్య రంగంలో కూడా పెద్ద మార్పులు తీసుకురానున్నారు . కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. పీఎం విశ్వకర్మ, పీఎమ్ ఫసల్ బీమా యోజన, పీఎం శ్రీస్కూల్స్ వంటి కేంద్ర పథకాలను కూడా పూర్తి స్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలను ఒక్కసారిగా రద్దు చేయబోమని సీఎం సువేందు అధికారి ఈ సమావేశంలో స్పష్టం చేసినట్లు సమాచారం.

## మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది

దేశ రాజ్యాంగంపై నిరంతరాయంగా దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీలో జరిగిన బహుజన్ స్వాభిమాన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, అది డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు సజీవ రూపమని తెలిపారు. మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని చెప్పారు. మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారిందని, కానీ అదే మహనీయులు రాసిన రాజ్యాంగంపై, వారు నమ్మిన సిద్ధాంతాలపై దాడులు జరుగుతుంటే మాత్రం అందరూ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంపై ప్రధాని మోదీ రోజు దాడి చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, దేశంలో కుల గణన చేపట్టకపోవడం ఇందులో భాగమేనన్నారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాహుల? గాంధీ దుయ్యబట్టారు.“ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లొద్దు, బంగారం కొనొద్దు, ఎలక్ట్రిక్ వాహనాలు కొనండి అని చెప్తున్నారు. ఆయనే



స్వయంగా వేల కోట్ల రూపాయల విలువైన విమానాల్లో విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది. ఆర్థిక తుపాను రాబోతుంది. మీరే చూడండి. రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి. ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏమీ లేదని ప్రధాని చెప్పారు. పెట్రోల్ ధరలు పెరగవన్నారు. ఈరోజు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే అంబానీ మాత్రం భారతదేశం నుంచి విదేశాలకు పెట్రోల్‌ను ఎగుమతి చేస్తున్నారు. అంబానీ రష్యా నుంచి పెట్రోల్‌ను కొనుగోలు చేసి విదేశాల్లో విక్రయిస్తున్నారు. ఆ డబ్బుతోనే ప్రధానికి నిధులు సమకూరుస్తున్నారు.”--రాహుల్ గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత’అలా చేయకుండా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు’ మరోవైపు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి ప్రధాని మోదీ మెలోడి చాక్లెట్లు ఇవ్వడంపైనా రాహుల్? స్పందించారు. ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆయన, ఇటలీ ప్రధానితో చాక్లెట్లు తిని వీడియోలు తీశారని ఎద్దేవా చేశారు. అమేఠీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. “మనకు చమురు హర్మూజ్ జలసంధి గుండా వస్తుంది కానీ ఇప్పుడు దానిని మూసివేశారు. అయినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చమురు, గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, అంతా బాగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత రెండు నెలలుగా పార్లమెంటులోనూ, ప్రసంగాల్లోనూ ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలల తరబడి చెబుతూనే ఉన్నాను. దీని వల్ల రైతులు, కార్మికులు, యువత, సోదరీమణులు తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఇలా చెబితే బీజేపీ నాయకులు నన్ను ఎగతాళి చేస్తున్నారు. ప్రజలను రక్షించడానికి, వారికి ఆర్థిక రక్షణ కవచం కోసం నరేంద్ర మోదీ గత మూడు నెలలుగా చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఆయన అలా చేయలేదు. దానికి బదులుగా ఆయన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు.” అని రాహుల్ గాంధీ అన్నారు.”ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని కలవడానికి వెళ్లే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలతో ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని చెప్పారు. ప్రజలు పెట్రోల్ తక్కువగా వాడాలని, బంగారం కొనవద్దని, తక్కువ ఖర్చు చేయాలని, విదేశాలకు ప్రయాణించడం మానుకోవాలని అన్నారు. కానీ, కేవలం ఒక్క రోజు తర్వాత మోదీ తన జేబులో చాక్లెట్లు పెట్టుకుని రూ. 3,000–4,000 కోట్ల విలువైన విమానం ఎక్కి ఇటలీకి వెళ్లారు. అక్కడ ప్రధానమంత్రికి మెలోని చాక్లెట్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలను ఏ విధంగా అపహాస్యం చేస్తున్నారో ఇప్పుడు చూడండి. పెట్రోల్, గ్యాస్ కొరత ఉంది. వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది, రైతులకు ఎరువులు అందడం లేదు, మొత్తం పారిశ్రామిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ‘పెద్ద నోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని నిర్మూలించకపోతే నన్ను ఉరితీయండి’ అని నరేంద్ర మోదీ అన్నారు. మీకు గుర్తుందా? ఆయన చేతులు జోడించి ఏడుస్తూ ఆ మాట అన్నారు. కొవిడ్ సమయంలో విధించారు, కార్మికులు నష్టపోయారు, రైతులు నాశనమయ్యారు. ఇప్పుడు మరోసారి చేతులు జోడించి ఏడ్చే సమయం వస్తోంది.” అని రాహుల్ గాంధీ అన్నారు.

## బంగాల్‌లో బుల్డోజర్ యాక్షన్‌పై మమత ఫైర్ - మైనార్టీలు, వీధి వ్యాపారులే బీజేపీ లక్ష్యమంటూ ఆరోపణలు

**బంగాల్:** అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ‘బుల్డోజర్ సంస్కృతి’కి వ్యతిరేకంగా మే 21న భారీ ఆందోళనలు చేపట్టనున్నట్లు అఖిల భారత తృణమూల్ కాంగ్రెస్ (ఏఐటీసీ) ప్రకటించింది. బీజేపీ ప్రభుత్వం వచ్చాక వీధి వ్యాపారులను బలవంతంగా ఖాళీ చేయించడం, మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేసుకోవడాన్ని నిరసిస్తూ కోల్‌కతా, పరిసర ప్రాంతాల్లో ఈ నిరసనలు నిర్వహించనున్నట్లు పార్టీ తెలిపింది.హౌరా స్టేషన్, శీల్దా స్టేషన్, బాలిగంజ్ సమీప ప్రాంతాల్లో ఈ ఆందోళను చేపట్టనున్నారని టీఎంసీ తెలిపింది. వీధి వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడం, చిన్న వ్యాపారులను ఇబ్బందులకు గురిచేయడంపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని పార్టీ పేర్కొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనేలా ఆందోళనలు చేపట్టనున్నారు.‘మైనార్టీలను లక్ష్యంగా చేస్తున్నారు’మంగళవారం కాళీఘాట్‌లో జరిగిన పార్టీ ఎమ్మెల్యేల సమావేశంలో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ‘మైనార్టీ వర్గాలను లక్ష్యంగా చేస్తున్నారు. వీధి వ్యాపారుల



దుకాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోంది. రాబోయే రోజుల్లో దిల్లీలో బీజేపీ అధికారాన్ని కోల్పోతుంది’ అని వ్యాఖ్యానించారు. టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తన ఇల్లు కూల్చినా, నోటీసులు ఇచ్చినా , వాళ్లు ఏం చేయాలనుకున్నా భయపడనని చెప్పారు. ఎన్నికలలో ఓటమి పాలైన ప్పటికీ, బీజేపీకి వ్యతిరేకంగా తమ రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.అభిషేక్‌పై కేసు నమోదుఇటీవల అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో అభిషేక్ బెనర్జీపై బిధాన్‌నగర్ నార్త్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. మహేశ్తల, ఆరాంబాఘ్, హరింఘాటా, నందిగ్రామ్ ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో చేసిన వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అభిషేక్ బెనర్జీ రెచ్చగొచ్చే, బెదిరింపు ప్రసంగాలు చేశారని, అవి హింసను ప్రేరేపించి, ప్రజాశాంతికి భంగం కలిగించగలవని రాజీబ్ సర్కార్ ఫిర్యాదు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై చేసిన వ్యాఖ్యలు కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. ‘అభిషేక్ బెనర్జీ ఆఫిషియల్’ ఫేస్‌బుక్ ఖాతా సహా పలు సోషల్ మీడియా వేదికల ద్వారా ఆ వ్యాఖ్యలు ప్రచారం అయ్యాయని పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహిత, ప్రజాప్రతినిధుల చట్టం 1951లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం బంగాల్?లో జరిగిన హింసాత్మక ఘటనలపై టీఎంసీ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. కోల్‌కతా, హౌరా సహా పలు జిల్లాల్లో టీఎంసీ కార్యాలయాలు, కార్యకర్తలపై దాడులు, అగ్నిప్రమాదాలు, ధ్వంస ఘటనలు జరిగాయని పిటిషన్‌లో పేర్కొంది. బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోర్టును కోరింది. మే 14న మమతా బెనర్జీ న్యాయవాది దుస్తుల్లో కలకత్తా హైకోర్టుకు హాజరయ్యారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హెచ్?సీ సుజోయ్? పాల్ ఎదుట పిటిషన్‌కు సంబంధించిన విచారణలో పాల్గొన్నారు. ఇక ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన ఘర్షణలు, విధ్వంస ఘటనలపై బీజేపీ, టీఎంసీ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. పలువురు పార్టీ కార్యకర్తలు హత్యకు గురయ్యారని టీఎంసీ నాయకులు ఆరోపించగా, ఈ హింసాకాండపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు.

## యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ

**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌న వూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి ‘బుల్డోజర్ యాక్షన్’కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ (ణవీ) కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాల యం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు. ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్రయోజ నాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమణదా రులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది.లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జిస్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందోళనకా



రులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరసనల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు -సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# ట్రంప్ అధికారాలకు కత్తెర

ప్రపంచం అతలాకుతలం అవుతున్నా..తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితేపశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహారశైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమినియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం



వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ ర్గి÷నైరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వణ్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# జనగణనలో కులగణనకు సుప్రీం ఓకే

**● వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ**




**న్యూఢిల్లీ,మే20:** కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

# టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

**● తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ● తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి**



**అమరావతి,మే20:** రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్ట నున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరుల ందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# నేటి నుంచి సరస్వతి అంత్యపుష్కరాలు



**ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ**

**వరంగల్,మే20:** సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్‌లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించా రు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందిం చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం



**● యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం**

**వాషింగ్టన్,మే20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ క్లళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాల పై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

గురువారం,
మే 21, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!

తెలంగాణలోని మరకత శివలింగం– ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!

ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.

మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది?పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.



**చందిప్ప క్షేత్రం చరిత్ర**

సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**

11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**

చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు

పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**అభిషేక ప్రియుడు**

శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి ఒక నియమానుసారం ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ సోమేశ్వర మరకత లింగాన్ని అభిషేకించి, అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ముఖ్యంగా అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. పౌంఅర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ణ్ణమి రోజున లింగాభిషేక జలాలతో స్నానం చేస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అలాగే బ్రాహ్మీ ముహూర్తంలో మరకత సోమేశ్వర స్వామికి అభిషేకం చేస్తే పరమశివుని కటాక్షం త్వరగా సిద్ధిస్తుందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**

2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం

చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.


**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# శ్రీ చక్రం ఆకారంలో "దేవీ ఆలయం" - మహిళలే "పూజారులు"!

ఏదైనా దేవాలయానికి వెళ్లినా అక్కడ పురుషులే పూజారులుగా ఉంటారు. వాళ్లే అన్ని రకాల పూజలు నిర్వహిస్తారు. కానీ ఇప్పుడు చెప్పుకోబోయే గుడిలో మాత్రం మహిళలు అర్చకులుగా మారి పూజాదికాలు నిర్వహిస్తారు. వీరితో పాటు రైతులూ ఉంటారు. పైగా ఈ దేవాలయాన్ని శ్రీ చక్రం ఆకారంలో నిర్మించడం విశేషం. అంతేకాకుండా ఈ ఆలయం వెనుక మరికొన్ని ఆసక్తికరమైన అంశాలూ ఉన్నాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

పైన చెప్పిన వివరాలు అన్నీ దేవీపురం క్షేత్రం ప్రత్యేకతలు. త్రిపురసుందరి కోరి మరీ కట్టించుకున్న మహిమాన్వితమైన క్షేత్రం. దాదాపు 10 ఎకరాల్లో నిర్మించిన ఈ ఆలయం ఆంధ్ర ప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం దేవీపురంలో ఉంది. ఈ ఆలయాన్ని మహామేరు శ్రీ చక్రం ఆకారంలో నిర్మించారు. అంతేకాకుండా 108 అడుగుల ఎత్తు, 108 అడుగుల వెడల్పు, 9 ఆవరణలతో మూడు అంతస్తుల్లో ఈ గుడి ఉంటుంది. గర్భాలయంలో కొలువైన మూలమూర్తి.. సహస్రాక్షి రాజరాజేశ్వరిగా పూజలు అందుకుంటుంది. రాజరాజేశ్వరి దేవితో పాటు 108 దేవతల విగ్రహాలను ఉపాలయాల్లో ప్రతిష్ఠించారు. కులమతాలకు అతీతంగా ఎవరైనా దర్శించుకునేలా నిర్మించిన ఈ ఆలయం నిర్మాణం వెనుక ఆసక్తికరమైన కథనం ఉందిఎవరు నిర్మించారు: ముంబయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌లో అణుశాస్త్రవేత్తగా పని చేసేవారు డా. ప్రహ్లాద శాస్త్రి. అమ్మవారి భక్తుడు కావడంతో నిత్యం ధ్యానం చేసేవారు. అయితే ఇలానే ఓసారి ధ్యానంలో ఉన్నప్పుడు తన కోసం ఓ గుడి నిర్మించమని త్రిపురసుందరీదేవి ఆయన్ని ఆదేశించిందట. దాంతో చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసి.. సొంతూరు వైజాగ్?కు చేరుకుని అమ్మవారి ఉపాసకుడిగా,మృతానంద స్వామిగా మారారు. అలా మొదటగా 1985లో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారట. అయితే అది పూర్తి కావడానికి దాదాపు 10 సంవత్సరాల సమయం పట్టిందంట. ఆలయ



నిర్మాణానికి తగిన చోటును వెతుకుతూ ఇక్కడ తవ్విన సమయంలో అగ్నిలో కాల్చిన గుర్తులున్న పంచలోహ శ్రీచక్ర మహామేరువు కనిపించిందట. దీని గతచరిత్ర పరిశోధిస్తే.. ఈ ప్రాంతంలో దాదాపు 250 సంవత్సరాల క్రితం గొప్ప యాగం జరిగినట్లుగా, అది పూర్తికాగానే ఆ శ్రీచక్ర మహామేరువును భూమిలో నిక్షిప్తం చేసినట్లుగా తెలిసిందట. దీంతో ఆ శ్రీచక్రాన్ని ఆధారంగా చేసుకునే ఇక్కడ ఆలయాన్ని రూపొందించారని ప్రశస్తి.కులమతాలకు అతీతంగా: ఇక్కడ పూజారులు ఎవరూ ఉండరు. స్థానిక రైతులు, మహిళలు మాత్రమే శ్రీ కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందనివిద్యా పూజా విధానాన్ని నేర్చుకుని ఇక్కడ అర్చకులుగా వ్యవహరిస్తున్నారు. రైతులకు తొలి ప్రాధాన్యం ఇచ్చే ఈ ఆలయంలో ఎవరైనా పూజారులుగా పనిచేయొచ్చని అంటారు ఆలయ నిర్వాహక ులు. ఇంకా.. శివాలయంలో ఒకేసారి 1000 మంది కూర్చుని పూజలు చేసుకునేలా శివలింగాలూ ఉంటాయి. చండీహోమం, నవావరణ అర్చన, రుద్రాభిషేకంతో పాటు నిత్యం విశేష పూజలు నిర్వహిస్తారు. ఇక్కడ అమ్మవారిని పూజించి, ఏదయినా మొక్కుకుంటే త్వరగా నెరవేరుతుందని భక్తుల నమ్మకం. ఇక మహాశివరాత్రి, కార్తికమాసం, దేవీనవరాత్రుల సమయంలో జరిగే విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచీ భక్తులు ఈ క్షేత్రానికి వస్తుంటారు.

అమ్మాయిల కోసం గురుకుల పాఠశాల: కేవలం ఆలయం మాత్రమే కాకుండా శ్రీ విద్యా ట్రస్టు నేతృత్వంలో అమ్మాయిల కోసం "అమృతకన్య" అనే గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఔత్సాహికులకు చదువుతోపాటు అమ్మవారి సాధనపట్ల కూడా అవగాహన కల్పిస్తారు. అదే విధంగా మహిళలకు పలు అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు అందించి, ఆదాయబాట పట్టేలానూ ప్రోత్సహిస్తున్నారు.

ఎలా చేరుకోవాలి: ఈ ఆలయం అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని దేవీపురంలో ఉంది. కాబట్టి రైలు ద్వారా రావాలనుకునే భక్తులు అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి బస్సులు, ప్రైవేట్? వాహనాల ద్వారా గుడి వద్దకు చేరుకోవచ్చు. రైల్వే స్టేషన్? నుంచి దేవాలయానికి 12 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది.

# ప్రపంచ నవ్వుల దినోత్సవం" - నవ్వకపోవడంతో ఏం కోల్పోతున్నారో తెలుసా?




"నవ్వడం యోగమో కాదో తెలియదుగానీ.. నవ్వకపోవడం మాత్రం ఖచ్చితంగా రోగమే"! అవును మరి, మనస్ఫూర్తిగా నవ్వితే మెదడులో మన మనసుకు నచ్చిన దోస్తులాంటి బీటా–ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి. బ్రెయిన్?ను ప్రెషర్?లోకి నెట్టే కార్టిసాల్, ఎపినెఫ్రిన్ వంటి ఎనిమీ హార్మోన్స్ తగ్గిపోతాయి. ఫస్ట్ ఇవి రెండూ జరిగితే చాలు, రోజంతా మనస్సు హాయిగా ఉంటుంది. ఇక ఆ తర్వాత అన్నీ లాభాలే అంటే నమ్మాల్సిందే.మరి, ఇంతకీ మీలోని ఆ మనిషి "మర మనిషి"లా ఎందుకు మారిపోతున్నాడట? కేవలం టాస్క్? యాక్సెప్టెడ్?, టాస్క్? కంప్లీటెడ్ అని పలకడానికి మాత్రమే పెదాలను వాడుతూ.. ఎలాంటి ఫీలింగ్స్ లేని రోబో వెర్షన్?లా ఎందుకు బిహేవ్? చేసున్నాడట? ఈ పరిస్థితి లాంగ్? టైమ్?లో ఎలాంటి సమస్యలను.. కాదు కాదు, ఎంతటి ముప్పును తెచ్చి పెడుతుందో ఆ మనిషి కాస్తైనా ఐడియా ఉందా?? మనసులోకి బందిపోట్ల తీరుగా చొరబడే నెగెటివ్ థాట్స్?ను.. ఒఆ మనిషికి తెలుసంటనా..? లేదంటనా?? సరే, ఇప్పటిదాకా జరిగిందేదో జరిగిపోయింది. ఇవాళ "ప్రపంచ నవ్వుల దినోత్సవం". ప్రతి ఏటా మే ఫస్ట్ సండేను ఇలా స్నంత వరకూ టాస్క్ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే జీవించి ఉన్నంత వరకూ ఏదో ఒక టాస్క్? రన్? అవుతూనే ఉంటుంది. దానికి నవ్వడాన్ని ఆపడం ఎందుకు? ఇవి రెండూ వేర్వేరు విషయాలు కదా! మీకు తెలుసా? సీరియస్?గా, మానసిక ఒత్తిడితో పనిచేయడం కన్నా, ఆహ్లాదకర వాతావరణంలో పనిచేస్తే ఔట్? పుట్? క్వాలిటీగా వస్తుందని రీసెర్చ్?లు చెబుతున్నాయి. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ఇతరులకన్నా 13% ఎక్కువ రిజల్ట్? తెస్తున్నారని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన "సైద్ బిజినెస్ స్కూల్" రీసెర్చ్ వెల్లడించింది. సో.. నీ టాస్క్? పర్ఫెక్ట్?గా కంప్లీట్? కావడానికి కూడా నువ్వు నవ్వాలంట గురూ!చైన్ లింక్..ఇక నీ పర్సనల్?, ఫ్యామిలీ, రిలేషన్స్.. వీటన్నింటినీ బలంగా లింక్? చేసే అత్యంత బలమైన గొలుసు ఏదైనా ఉందంటే, చెబితే నమ్మవుగానీ అది నీ నవ్వేనట! ముఖంలో చిరునవ్వుతో కనిపించే వారిని చూస్తే ఎదుటివారికి ఒక రిలాక్సేషన్? ఫీల్? కలుగుతుందట. అప్రయత్నంగా వారి పెదాలపైనా ఒక స్పార్క్? జనరేట్? అవుతుందట. కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు దాదాపు 30 ఏళ్ల పాటు నిర్వహించిన లాంగిట్యూడినల్ అధ్యయనం ప్రకారం.. మనస్ఫూర్తిగా నవ్వుతూ కనిపించే వారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తేల్చింది. నవ్వేవారు అందరికీ నచ్చేస్తారు. అందరికీ లవబుల్? అయిపోతారట. అంతే మరి.. ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు తెప్పలు. రత్నాలు మాత్రమే అక్కడక్కడా! పక్కవాళ్లు కూడా పట్టుకుంటారు.. కాస్త జారనివ్వు బాసూ!

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!

'ఏకాగ్రత, జ్ఞాపకశక్తి' తగ్గిపోతోందా – ఈ పనులతో మీ బ్రెయిన్ షార్ప్‌గా పనిచేస్తుందట!

జ్ఞాపకాలు పదేపదే గుర్తుకొస్తూ మనల్ని ఉక్కిరిబిక్కిరి చేసే అరుదైన ఆస్తులు. జ్ఞాపకశక్తిని కలిగి ఉండటం ఓ అరుదైన వరం. అదే లేకుంటే మన జీవితానికి ఎలాంటి విలువ లేదు. వ్యక్తి సామాజిక, భావోద్వేగ స్పందనల్లో, అర్థవంతమై పనితీరుల్లో జ్ఞాపకశక్తి కీలక పాత్ర పోషిస్తుంది. మరి ఇంతటి శక్తి సాధనం మన బ్రెయిన్?లో ఎలా పనిచేస్తుంది? ఎప్పుడో జరిగిన సంఘటనల్ని సైతం ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటుంది? లాంటి విషయాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!జ్ఞాపకాలు 3 రకాలు :సెన్సువల్ మెమొరీ : దీన్నే ఇంద్రియ జ్ఞానం లేదా షార్ట్ టర్మ్ మెమొరీ అని కూడా అనొచ్చు. కొన్ని మిల్లీసెకన్లు మాత్రం ఇది ఉంటుంది. వాసన, శబ్దాలు, దృశ్యాలు లాంటి వాటిని అర్థం చేసుకునేంత సేపు మాత్రమే ఈ జ్ఞాపకం పనిచేస్తుంది. కళ్లు, ముక్కు, నాలుక, చెవులు, చర్మం నుంచి వచ్చే సమాచారాన్ని మెదడులోని ఐదు ఇంద్రియా జ్ఞాన ప్రాంతాలు ప్రాసెస్ చేయడానికి ఇది ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.వర్కింగ్ మెమొరీ : మెదడులోని సమాచారాన్ని కొద్ది సేపు మాత్రమే తాత్కాలికంగా గుర్తుంచుకుని, దాన్ని ఉపయోగించడానికి సహాయపడే మానసిక వ్యవస్థ ఇది. ఎలాగంటే, ఓ వ్యక్తి చెప్పిన మొబైల్ నంబరు లేదా చిరుమానాను రాసే వరకు గుర్తుంచుకుంటుంది. ఇది బలహీనంగా ఉంటే చదవడం, నేర్చుకోవడం, దృష్టి కేంద్రీకరించడంలో ఇబ్బందులు రావొచ్చని నిపుణులు చెబుతున్నారు.లాంగ్ టర్మ్ మెమొరీ : జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలు, అలవాట్లు, నైపుణ్యాలు, సమాచారం, అనుభవాలు, వాస్తవాలు, భావోద్వేగ అనుబంధాలు లాంటి వాటిని బ్రెయిన్?లో సుదీర్ఘకాలం నిక్షిప్తం చేసే సామర్థ్యం దీనిది. అపరిమితమైన సమాచారాన్ని ఇది భద్రపరుస్తుందంటున్నారు నిపుణులు. జ్ఞాపకాల్ని స్టోరేజ్ చేయడం, అవసరమైనప్పుడు రీకాల్ చేసుకోవడం దీని విధులని పేర్కొంటున్నారు.మీ పిల్లల్లో ఈ లక్షణాలు ఉన్నాయా? – అయితే పోషకాహార లోపం ఉన్నట్టేనట!వర్కింగ్ మెమొరీ పరిమితం : మనం ఎంత సమర్థంగా చదవగలం, గుర్తుంచు కోగలం అన్న దానిని వర్కింగ్ మెమొరీ నిర్ధారిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మన అలవాట్లను మార్చుకోవడం, కొన్ని రకాల సులభతర పద్ధతుల్ని అలవరచుకోవడం ద్వారా వర్కింగ్, దీర్ఘకాల జ్ఞాపకాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అంటున్నారు.ఫోన్లకు దూరంగా జరగండి : స్మార్ట్?ఫోన్లు మీ వర్కింగ్ మెమొరీ సామర్థ్యాన్ని తగ్గిస్తాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ముఖ్యంగా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పనిచేస్తున్నప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందట. చివరికి ఫోన్ మీకు దగ్గరలో ఉన్నా, సైలెంట్ మోడ్?లో పెట్టినా, జ్ఞాపకశక్తిని అందుకునే సామర్థ్యాన్ని హరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే, మనకు తెలియకుండానే మెదడు స్మార్ట్?ఫోన్ల వైపు లాగుతుంటుంది. కనీసం నోటిఫికేషన్లు అయినా చూద్దామనే భావన మనసులో కలుగుతూ ఉంటుంది. కాబట్టి, ఒక అంశంపై దృష్టి సారించాలనుకున్నప్పుడు ఫోన్?ను దగ్గరలో లేకుండా చూసుకోవాలి.మెదడుతో పరుగులు వద్దు : చదువు, ఉద్యోగం,



ఉద్వేగాల ఒత్తిడి మన బ్రెయిన్?లోని జ్ఞాపకశక్తి జాగాను చాలా వరకు కబ్జా చేస్తాయి. ఏ విషయంలోనైనా మీరు ఆందోళన చెందుతున్నా, పరుగులు తీసే ఆలోచనలతో పక్కదోవ పడుతున్నా, వర్కింగ్ మెమొరీని చాలా వరకు ఖర్చు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. మెదడు ఆలోచనల్ని అదుపులో పెట్టుకోవడం, సేదతీరడం లాంటి సాధనాల ద్వారా క్రియాశీలక జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, ఒత్తిడిని తగ్గించుకోవచ్చంటున్నారు. యోగా, ధ్యానం, బ్రీతింగ్ టెక్నిక్?లు దీనికి సహాయపడతాయట. ముక్కు ద్వారా లోతైనా శ్వాస తీసుకొని, కొద్ది సేపు ఆపి, నోటి ద్వారా నెమ్మదిగా గాలి వదలడం లాంటి సాధనాలు చేయొచ్చు. ఇలా 5 నిమిషాల పాటు పునరావృతం చేసినట్లయితే నాడీ వ్యవస్థపై ఒత్తిడి తగ్గి, అభ్యసన అవకాశాలు మెరుగుపడతాయని పలు అధ్యయనాల్లో తేలింది.

చంకింగ్?ను (విభజన) పాటించండి : పెద్ద సమాచారం లేదా డేటాను చిన్నచిన్న అర్థవంతమైన ముక్కలుగా విభజించి సులభంగా గుర్తు పెట్టుకునే, ప్రాసెస్ చేసే ప్రక్రియను అలవాటు చేసుకోమంటున్నారు నిపుణులు. ఎలాగంటే, కొన్ని ఫోన్ నంబర్లు లేదా జాబితాలు/పదాల్ని గుర్తు పెట్టుకోవాలనుకోండి. వాటిని చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి గ్రూపులుగా మెదడులో భద్రపరచుకుంటే, వాటిని జ్ఞప్తికి తెచ్చుకోవడం ఈజీ అవుతుంది. ఈ క్రమంలో స్టేజీ ఎక్కి ఒక ప్రజంటేషన్ ఇవ్వాలన్నా ఇదే పద్ధతిని పాటిస్తే, మీరు చెప్పే ముఖ్యమైన పాయింట్లు వినే వారికి చక్కగా అర్థమవుతాయి. అర్థవంతమైన సమాచారాన్ని ఒక క్రమ పద్ధతిలో విభజించే విధానాన్ని అలవరచుకోవడం ఇక్కడ చాలా కీలకం. దీనివల్ల బ్రెయిన్?పై భారం తగ్గి సునాయసంగా జ్ఞాపకం చేసుకోగలుగుతామట.తిరిగి పొందడం అలవరుచుకోండి : ఒక విషయాన్ని నేర్చుకున్న తర్వాత దాన్ని ఎంత త్వరగా మరిచిపోతామో 19వ శతాబ్దంలో జర్మనీ మానసిక శాస్త్రవేత్త హెర్మన్ ఎబింగాస్ (ఆధారాలతో రుజువు చేశారు. మనం నేర్చుకున్న విషయాల్లో కొన్నింటిని కనీసం 30 నిముషాల్లోపే, దాదాపు సగభాగం వరకు మరిచిపోతామని ఆయన శాస్త్రీయంగా నిరూపించారు. మిగిలిన వాటిని మరుసటి రోజుకు మరిచిపోతామని పేర్కొన్నారు. స్వల్ప సమయంలో ఎక్కువ విషయాన్ని నేర్చుకోవాలనుకున్నప్పుడు ఒకసారి విన్న, చూసిన, నేర్చుకున్న దానిని తిరిగి పొందడం ద్వారా సాధన చేయాలన్నారు. నోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి బదులుగా వాటిని పక్కనబెట్టి, ముఖ్యమైన భావనల్ని మననం చేసుకోవడానికి ప్రయత్నించాలంటున్నారు నిపుణులు. నోట్స్ చూడకుండా, మీరు ఒక విషయాన్ని వేరొకరికి బోధిస్తున్నట్లుగా, చురుకుగా బిగ్గరగా అంటూ ఉండమని సూచిస్తున్నారుమధ్యలో విరామం తీసుకోండి : ఒకేసారి మొత్తం చదవకండి. విషయాన్ని దీర్ఘకాలికంగా గుర్తుంచుకోవడం కోసం, మధ్యనోట్స్?ను మళ్లీ రివిజన్ చేయడానికి మధ్యలో విరామం తీసుకుంటూ రివిజన్ చేయండి. దీనివల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందంటున్నారు నిపుణులు. కొత్త విషయాన్ని నేర్చుకున్న 2 రోజులు, 7 రోజులు, చివరగా 30 రోజుల తర్వాత రివిజన్ చేయండి. ఈ రోజు, రేపు, ఎల్లుండి చదివి, 7వ రోజున ఆ విషయం గుర్తుందో లేదా తనిఖీ చేయడానికి పేపర్ లేదా కంప్యూటర్?పై రాయండి.సరిగా నిద్రపోండి : గాఢ నిద్రలో జ్ఞాపకాలు స్థిరపడతాయంటున్నారు నిపుణులు. క్రమబద్ధమైన నిద్రవేళలు జ్ఞాపక శక్తి పెరుగుదలకు దోహదపడతాయని సూచిస్తున్నారు.వ్యాయామం : ఏరోబిక్ వ్యాయామం మెదడుకు రక్త ప్రసరణను పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుందని పేర్కొంటున్నారు.జ్ఞాపకం అనేది కేవలం మేధస్సుకు సంబంధించిన విషయం ఒక్కటే కాదని, అది వ్యూహానికి సంబంధించిందని తెలియజేస్తున్నారు. మన జీవన విధానంలో, చదువులో, పనిలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే జ్ఞాపక శక్తిని గణనీయంగా మెరుగుపరచుకోవచ్చునని సలహా ఇస్తున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు రైతు ప్రభుత్వమే

**హుస్నాబాద్ :** మార్క అనిల్ కుమార్ గౌడ్.కాంగ్రెస్ నాయకులు, హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చిందిహుస్నాబాద్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోలులో గత ప్రభుత్వంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారురైతుల సమస్యలు పట్టని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గారు వర్షాకాలంలో తడిసిన వడ్లను రైతు నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధరకు మూడు రోజుల్లో మిల్లులకు తరలించేలా రాష్ట్ర వ్యవసాయ అధికారులను హుస్నాబాద్ మార్కెట్ కు రప్పించి రైతులకు న్యాయం చేసిన గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి గురించి అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదుధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు, ప్రభుత్వంపై ఆర్థిక భారం ఎంత ఉన్న రైతులకు నష్టం జరగకూడదని పొన్నం ప్రభాకర్ గారు వ్యవసాయ అధికారులను, జిల్లా కలెక్టర్లను, రెవెన్యూ అధికారులను, ట్రాన్స్పోర్ట్ కు సంబంధించి అధికారులను ఆదేశిస్తూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు చేపడుతున్నారు రైతులను కష్టపెట్టిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజాప్రతినిధిగా భాగస్వామి అయిన



మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గారు రైతు బిడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి మీద మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని గతంలో ఒకసారి మీరు రైతులకు చేసిన నష్టం గురించి తెలుసుకోండితేమ శాతం మరియు తాలు పేరుతో కోతలు:

వడ్లలో తేమ ఎక్కువ ఉందనే సాకుతో మరియు తాలు పేరుతో మిల్లర్లు క్వింటాల్‌కు 5 నుంచి 6 కిలోల వరకు కోత విధించారు.

**– రవాణా, గన్నీ బ్యాగుల కొరత:**
కొనుగోలు కేంద్రాలకు సకాలంలో గన్నీ సంచులు చేరకపోవడం, రవాణాకు లారీలు దొరకకపోవడంతో ధాన్యం తరలింపులో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు

**– మౌలిక వసతుల లోపం:**
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబోసేందుకు వసతులు లేకపోవడం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయారు.

**– కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షణ:**
ధాన్యం విక్రయించడానికి రైతులు రోజుల తరబడి కేంద్రాల వద్ద పడిగాపులు కాశి ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రైతుల గోడు పట్టని సతీష్ కుమార్ గారు రైతుల గురించి ధాన్యం కొనుగోలు విషయంలో రోజు జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రైతుల కోసం పనిచేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని విమర్శించినందుకు వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మరియు రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం..

# గోరక్ష కార్యకర్తల అక్రమ అరెస్టులు... ప్రజాస్వామ్య హక్కుల అణచివేతపై ఆగ్రహం కంచి మహేందర్



**కూకట్‌పల్లి మే 20 :** కూకట్ పల్లి నియోజకవర్గం బబ్బుగూడ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గోవుల తరలింపులు, గోవధం మరియు అక్రమ క్రయవిక్రయాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న "చలో బబ్బు గూడ" కార్యక్రమానికి పిలుపునిచ్చిన గోరక్ష కార్యకర్తలను పోలీసులు తెల్లవారు జామునే అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కార్యకర్తలను వారి ఇళ్ల వద్ద నుంచే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, ముందుగా సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడి నుండి కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌కు మార్చినట్లు సమాచారం. అరెస్టు అయిన వారిలో కంచి మహేందర్, కృష్ణా గౌడ్, భార్గవ్ గౌడ్, హరి ప్రసాద్, విజయ్,గోగికర్ రోహిత్ ఉన్నారు. ఈ సందర్భంగా గోరక్ష కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి వచ్చిన గోభక్తుల గొంతును ప్రభుత్వం మరియు పోలీసులు అణిచివేయాలని ప్రయత్నించడం ఖండనీయమని పేర్కొన్నారు. గోవుల రక్షణ కోసం పోరాడుతున్న వారిపై ఈ విధమైన అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని, గోమాత సంరక్షణ కోసం తమ ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని కార్యకర్తలు స్పష్టం చేశారు."గోమాత రక్షణ కోసం మా పోరాటం ఆగదు... కొనసాగుతుంది"

# రైస్ మిల్లర్లు వరి ధాన్యం వేగంగా అన్ లోడు చేసుకోవాలి

**: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మే 20 :** రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింప చేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంలో కోతలు విధించడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టర్ వనపర్తి జిల్లా పరిధిలో పెబ్బేరు మండలం పరిధిలోని సాయి గోపాల ఇండస్ట్రీస్‌ను సందర్శించి వరి అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అదేవిధంగా, మండల పరిధిలోని పాతపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రం, చెలిమిల గ్రామ శివారులలో మెప్మా వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మిల్లర్లకు పలు కీలక సూచనలు చేశారు. రైస్ మిల్లర్లు వరి ధాన్యం లారీలను ఎక్కువ సమయం నిరీక్షింప చేయకుండా వేగంగా అన్లోడ్ చేసుకోవాలని, అదేవిధంగా ధాన్యంలో కోతలు విధించడానికి వీల్లేదని సూచించారు. రైతులు ధాన్యం తేమ శాతం నిర్దేశించిన దానికన్నా తక్కువే ఇస్తున్నారన్నారు. వరి ధాన్యంలో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించవద్దని స్పష్టం చేశారు. అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, మిల్లులు, గోదాముల వద్ద వేచి ఉన్న లారీలను వీలైనంత త్వరగా ఖాళీ చేయాలని సూచించారు. ట్రక్ షీట్లను వెంటనే వాట్సాప్ ద్వారా పీపీసీ ఇన్‌చార్జ్‌లకు పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. దీంతో ట్యాబ్ ఎంట్రీలు త్వరగా పూర్తై



రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలిపారు. పాత పల్లి, చెలిమెల గ్రామాల వద్ద వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి దాన్యం నమోదు రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ ఇన్‌చార్జ్‌లకు సూచనలు చేస్తూ, తేమశాతాన్ని పరిశీలించి వెంటనే రైతులను నిరీక్షింప చేయకుండా తూకం చేసి లోడ్ చేయాలని సూచించారు. రైతులు వరిని శుభ్రపరిచి తీసుకురావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. దీంతో మిల్లర్లు కోతలు విధించే ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ప్రశ్నించగా ట్రాన్స్పోర్ట్ కు



సంబంధించి కొంత లారీల కొరత ఉందని రైతులు చెప్పగా అదనపు లారీ లు పంపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వరి ధాన్యం తరలింపు విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అదేవిధంగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని వర్షం వస్తే రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఇన్చార్జిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, ఎంపీడీవో ప్రవీణ్, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# 'రమణి కళ్యాణం' ట్రైలర్, ప్రీ రిలీజ్ ఈవెంట్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని..




**హైదరాబాదు :** సూర్య వశిష్ట, దీప్షిక హీరో హీరోయిన్లుగా దర్శకుడు విజయ్ ఆదిరెడ్డి తెరకెక్కిస్తున్న ఎమోషనల్ డ్రామా 'రమణి కళ్యాణం' చిత్ర ట్రైలర్ మరియు ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో




నిన్న రాత్రి ఘనంగా నిర్వహించారు. కైట్స్ క్రియేటివ్స్ బ్యానర్‌పై విజయ్ ఆదిరెడ్డి, మనోజ్ చింతిరెడ్డి, శ్రీనాథ్ పసుపులేటి, సంజయ్ వెంపరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, సినీ నటుడు ఆలీ, యువ నాయకులు విష్ణురెడ్డి హాజరై చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే భావోద్వేగ కథాంశంతో తెరకెక్కిన 'రమణి కళ్యాణం' చిత్రం మంచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కొత్త కథలు, కొత్త ప్రతిభను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ నది అంత్య పుష్కరాల సందర్భంగా ప్రత్యేక వ్యాసం

- శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయం
- మూడు కళ్ళు గల శివుడు
- మూడు లింగాలుగా అవతరించాడు
- మహా విష్ణువు ఋషులతో నివసించిన ప్రాంతం ఇది !
- త్రిలింగ దేశంకు తెలంగాణ అని పేరు వచ్చింది
- కాళేశ్వరుడు, మల్లిఖార్జునుడు భీమేశ్వరుడుగా వెలిశాడు
- ( ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు)

**కరీంనగర్, మే 20 :** త్రిలింగ దేశంలోని మూడు శివుని ఆలయాలలో కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం త్రిలింగ దేశంలో ఉన్న ఇతర రెండు ఆలయాలు ద్రాక్షారామం, శ్రీశైలం ఉన్నాయి. ద్రాక్షారామ భీమేశ్వరుడు అని కూడా పిలుస్తారు. కాళేశ్వరం తెలంగాణా మరియూ మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న ఒక పట్టణం. ఈ పట్టణం పురాతనమైన మరియూ ప్రసిద్ధమైన కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇది శక్తివంతమైన శివుని ఆరాధనకు అంకితం చేయబడిన ఆలయం. ఈ ఆలయం చారిత్రాత్మక ప్రాధాన్యత అంశం ఏమిటంటే ఒక పీఠం లేదా పానుమట్టం మీద రెండు లింగాలు పట్టుకొనివుండటం. శివుడు లేదా ముక్తేశ్వరుడు మరొకటి శివుడు లేదా కాళేశ్వరుడు, మరొకటి యమ లేదా కాళేశ్వరుడు ద్వంధ పోరాటం కారణంగా ఈ ఆలయానికి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం అని పేరు వచ్చింది. త్రిలింగ దేశంలో ఉన్న ఇతర రెండు ఆలయాలు ద్రాక్షారామం, శ్రీశైలం వద్ద ఉన్నాయి. కరీంనగర్ ఆలయం ఎంతో ప్రత్యేకతలు కలిగి ఉంది. వాటిలో ఒకటి ముక్తేశ్వర లింగం లోని రంధ్రం, దీనిని ఎప్పుడూ నీటితో నింపలేము. దీని వెనుక ఉన్న కారణం ఇప్పటికే ఒక అద్భుతం.




చాలా మంది పరిశోధకులు దీనికి ఎటువంటి వివరణ ఇవ్వడంలో విఫలమైనారు. గోదావరి మరియూ ప్రాణహిత నదులు భూగర్భ సరస్వతీ నదిలో కలిసే కాళేశ్వరం పవిత్ర సంగమం వద్ద ప్రత్యేకంగా జరుపుకునే పుష్కరాలు. దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతలో అసమానమైనవని భావిస్తారు. తెలుగు ప్రజల భూమిని పురాతన కాలంలో ఆంధ్రదేశం మరియూ త్రిలింగ దేశం అని పిలిచేవారు. శివుడు "మూడు లింగాల దేశం". హిందూ చరిత్ర ప్రకారం శివుడు తెలుగుదేశం యొక్క సరిహద్దులను గుర్తించే మూడు పర్వతాలపై లింగంగా అవతరించాడు. అవి తెలంగాణా లోని కాళేశ్వరం, రాయలసీమ లోని శ్రీశైలం మరియూ తీర ప్రాంత ఆంధ్రలో " ద్రాక్షారామం" అని కూడా పిలుస్తారు. ద్రాక్షారామం అని భీమేశ్వరం అని కూడా పిలుస్తారు. తెలంగాణా అనే పదం తెలింగన, తెలింగ, త్రిలింగాల నుండి ఉద్భవించిందని కూడా నమ్ముతారు. తెలుగు వ్యాకరణ గ్రంథమైన ఆంధ్ర

ఆంధ్ర విష్ణువు మూడు పర్వతాలను మహేంద్ర కొండలతో కలుపుతూ ఒక అపారమైన గోడను నిర్మించి, దానిలో మూడు ల ఋషులతో తన నివాసం ఏర్పరచుకున్నాడు. అప్పటినుండి తెలుగు దేశానికి త్రిలింగం అని పేరు పెట్టారు.

సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఈ దేవాలయం విశేషంగా తెలంగాణా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. కులాల వారీగా బయట అన్నదాన సత్రాలు వెలిశాయి. గత సంవత్సరం మే 15 వ తేదీన సరస్వతీ పుష్కరాలు ప్రారంభమైన వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం ఈ ఆలయంలో విశేషంగా పూజలు నిర్వహించారు. కాళేశ్వరం అభివృద్ధికి రూ.200 కోట్లు (రెండు వందల కోట్లు) మంజూరు చేస్తామని గోదావరి పుష్కరాల లోపుగా పనులు పూర్తి చేయగలమని చెప్పారు.ఇక్కడ దాదాపు పది అడుగుల సరస్వతీ మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన హామీ ఇచ్చిన విధంగా ప్రస్తుతం మే 21, 2026 నుండి జూన్ 1 వరకు జరగనున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు పలు అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం మే 21 నుండి జూన్ 1 వరకు జరగనున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంతో పాటు పరిసరాల అభివృద్ధి పనులకోసం రూ.1.98 కోట్లు మంజూరు చేశారు. మొత్తం 162 రకాల అభివృద్ధి పనులను తెలంగాణా ప్రభుత్వం చేపట్టింది. భక్తుల రవాణా సౌకర్యార్థం రూ.3.71 కోట్లతో అత్యాధునిక హంగులతో కొత్త బస్ స్టేషన్ నిర్మిస్తున్నారు. బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న నదీ తీర ఆలయాల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సాగిస్తోంది. భవిష్యత్తులో కాళేశ్వరాన్ని అతిపెద్ద ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.

# ఉప్పల్ భగాయత్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ /** ఉప్పల్ భగాయత్‌లో రూ.10 కోట్లతో చేపట్టనున్న రోడ్ల పనులను బుధవారం ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎంతో కాలంగా భగాయత్ వాసులు రోడ్ల కోసం ఎదురుచూస్తున్నారనీ, వర్షాకాలం వస్తే బురదమయం, ఎండాకాలం వస్తే దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అని అన్నారు.ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తుందని ఆమె అన్నారు. హెచ్ఎండిఏ రూ.10 కోట్ల నిధులతో రోడ్ల పనులు ప్రారంభించామని ఆమె అన్నారు. నాణ్యతలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు ఆమె స్పష్టం చేశాం" అని అన్నారు. త్వరలో యువత కోసం మల్టీ లెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం, కాలనీ వాసుల శుభకార్యాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దుశలవారీగా పార్కులు, డ్రైనేజీ, వీధి దీపాలు పూర్తి చేస్తామని ఆమె వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఉప్పల్ భగాయత్‌ను, ఉప్పల్ నియోజకవర్గంలోనే ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతాం" అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో
ఈగ సంతోష్ , నిధానకవి సుధాకర్, పూజల ప్రభాకర్, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, అలుగుల అనీల్ కుమార్, బల్ రెడ్డి, అల్వాల భాస్కర్, డిన్నే భీమ్ సేన్, పస్తాం శ్రీరాములు, ఈగ నవీన్, మల్లెపెల్లి చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణ త్వరత గతిన పూర్తి చేయండి

**– సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి మృణాల్ శ్రేష్ట,**

**భద్రాచలం, మే 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు భద్రాచలం (119 ఎస్టి) నియోజకవర్గంలోని సర్ (ఎస్ ఐ ఆర్) ఓటర్ జాబి తా మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు రాజకీయ ప్రజాప్రతినిధులు బి ఎల్ ఏ లను త్వరితగతిన అపాయింట్ చేసి సంబంధిత బి ఎల్ వో లకు ఓటర్ సవరణ జాబిత ప్రక్రియ పూర్తి చేయడానికి సహకరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మరియు భద్రాచలం నియోజకవర్గం సహాయ ఎన్నికల అధికారి మృణాల్ శ్రేష్ట అన్నారు. బుధవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశం మందిరంలో భద్రాచలం నియోజకవర్గంలోన 179 పోలింగ్ స్టేషన్ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు రెవెన్యూ సిబ్బందితో ఓటర్ సవరణ మరియు మ్యాపింగ్ ప్రక్రియపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో ఎస్ ఐ ఆర్ సంబంధిత రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధులతో కలిసి సంబంధిత బిఎల్వోలు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఈనెల 15 నుండి 22 వరకు ఎస్ ఐ ఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ నెల 24న బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి ఫారాలను పంపిణీ చేయడానికి వెళుతున్నందున సంబంధిత రాజకీయ ప్రజా ప్రతినిధులు మీ తరఫున ప్రత్యేకంగా బిఎల్ఏ ను అపాయింట్ చేసి సర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణకు బి ఎల్



వో లకు సహకరించే విధంగా చూడాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రజలకు బి ఎల్ వో, బి ఎల్ ఎ ల పేరు, మొబైల్ నెంబర్, పోలీస్ స్టేషన్ వివరాలు తెలిసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని, బి ఎల్ ఓ మరియు బిఎల్ఎ లు ఇద్దరూ కలిసి నియోజకవర్గంలో ఉన్న ప్రముఖుల పేర్లు కూడా ఓటర్ జాబితాలో నమోదు చేయాలని, ఫారం-6,7,8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి మరణించిన ఓటర్ల వివరాలను ధ్రువీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని ఆయన అన్నారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను తయారు చేయాలని అన్నారు. ఈ ప్రక్రియ జూన్ 24 నుండి జూలై 25 వరకు చేపట్టి బిఎల్వోలు ఇంటింటికి సర్వే నిర్వహించి ఎన్మరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరించి సమగ్ర ఓటర్ జాబితా పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఎలక్షన్ డిటి శ్రీమతి వినయశీల మరియు వివిధ పార్టీల ప్రతినిధులు, వివిధ రెవెన్యూ కార్యాలయాల
డిటిలు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**– అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం**




**రంగారెడ్డి:** సోమవారం అదనపు కలెక్టర్(రెవెన్యూ) చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎం., డీసీఎస్ఓ, డీఆర్‌డీఓ, డీఎంఓ, డీఎల్‌ఎంఓ, డీసీఓ ,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.జిల్లాలో 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. ఇప్పటి వరకు 37 పీపీసీ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేయడం జరిగింది.సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు (తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని సూచించారు. అలాగే మిల్లుల వద్ద ఏ వాహనం కూడా ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో ఏవైనా ఉల్లంఘనలు గమన

# రిషభ్ పంత్ నోట బూతు మాటలు



ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ మరో ఓటమిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు 13 మ్యాచ్‌లలో తొమ్మిదింటిలో పరాజయం పాలైంది. దీంతో ప్లేఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది జట్టు. ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అది లాంఛనప్రాయమే. గెలిచినా, ఓడినా పెద్దగా తేడా ఉండదు. ప్లేఆఫ్స్ కు ఏ రకంగానూ దోహదపడదు. రాజస్థాన్ రాయల్స్ పై భారీ స్కోర్ చేసినప్పటికీ.. జట్టు ఓడిపోవడం కెప్టెన్ రిషభ్ పంత్ కు మింగుడు పడట్లేదు. తీవ్ర అసహనానికి గురయ్యాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సందర్భంగా మాట తూలాడు. బూతు మాట మాట్లాడు. "We are a f***ing good team.." అని వ్యాఖ్యానించాడు. మిగిలిన వాటి కంటే కూడా నిజంగా గొప్ప జట్టు అని ధీమా వ్యక్తం చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న చివరి మ్యాచ్‌పై గురించి అడిగినప్పుడు పాజిటివ్ గా బదులిచ్చాడు పంత్. "మా ప్రస్తుత పరిస్థితి ఎలా ఉన్నా, ఒక జట్టుగా మేము గర్వపడుతున్నాం. మాకున్న టీమ్ ఎలాంటిదో మాకు తెలుసు, మేము కచ్చితంగా గెలవగలమని నమ్ముతున్నాం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ మాకు పూర్తి ఆత్మవిశ్వాసం ఉంది. మాకు అనుకూలంగా జరగలేదని అందరికీ తెలుసు, కానీ అది మాది నిజంగా గొప్ప జట్టు అనే నిజాన్ని మార్చదు" అని పంత్ స్పష్టం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రధాన సమస్య బ్యాటింగే. జట్టు సారథి పంత్ వ్యక్తిగతంగా పేలవమైన సీజన్‌ను ఎదుర్కొన్నాడు. అతను 12 ఇన్నింగ్స్‌లలో ఏడు సార్లు 20 లేదా అంతకంటే తక్కువ స్కోర్లకే పరిమితమయ్యాడు. నికోలస్ పూరన్ వంటి హిట్టర్లు కూడా ఫామ్ కోల్పోయారు. ఇటీవల ఒక సెంచరీ చేసి, రాజస్థాన్ రాయల్స్ పై 96 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న మిచెల్ మార్ష్ కూడా ఈ ఐపీఎల్ ప్రారంభంలో మందకొడిగానే ఆడాడు. బ్యాటింగ్ వైఫల్యాన్ని జట్టు డైరెక్టర్ టామ్ మూడీ స్వయంగా అంగీకరించాడు. మిడిల్ ఆర్డర్ సరిగా రాణించకపోవడం వల్లే పాయింట్ల పట్టికలో అట్టడుగు భాగంలో కొనసాగుతున్నామని పేర్కొన్నాడు. జట్టు బ్యాటింగ్ వైఫల్యం మొత్తం ప్రదర్శనపై గణనీయమైన ప్రభావం చూపిందని చెప్పాడు.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఫర్వాలేదనిపించినా, బౌలర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. వైభవ్ సూర్యవంశీ 38 బంతుల్లో 93 పరుగులు, యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి లక్నో బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. 39 బంతుల్లోనే 221 పరుగుల లక్ష్యంలో 75 పరుగులు చేయడంతో రాజస్థాన్ ఓపెనర్లు విజయం దిశగా సాగారు. ఎడమచేతి స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌ను బౌలింగ్ కు దించకపోవడాన్ని పంత్ సమర్థించుకున్నాడు. అది వ్యూహాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించాడు. "ఎడమచేతి బ్యాటర్లు ఎక్కువసేపు బ్యాటింగ్ చేస్తున్నారు. అటువంటి సమయంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ప్రవేశపెట్టడం నాకు ఇష్టం లేదు, ఎందుకంటే దిగ్వేష్ రాఠీ (4-0-38-0) తుది జట్టులో ఉన్నాడు. రాఠీ జట్టులో ఉన్నప్పుడు షబ్బీ రిస్క్ ఎందుకు తీసుకోవాలి" అని పేర్కొన్నాడు.

# నా విజయానికి రాజ్ కుమార్ శర్మనే కీలక కారణం



ఐపీఎల్ లో విరాట్ కోహ్లీ తనదైన శైలిలో దూసుకెళ్తోన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ 2025 విజయాలను పునరావృతం చేయాలనే లక్ష్యంతో, ఆర్‌సీబీకి కోహ్లీ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 38 బంతుల్లో అజేయంగా 69 పరుగులు చేసి ఆర్‌సీబీని 6 వికెట్లతో గెలిపించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో 18 బంతుల్లో 28 (2 ఫోర్లు, 1 సిక్స్) నమోదు చేయగా, రాజస్థాన్ రాయల్స్‌తో ఏప్రిల్ 10న 16 బంతుల్లో 32 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 19, ఇంకొక మ్యాచ్‌లో 38 బంతుల్లో 50 పరుగులు సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌పై 44 బంతుల్లో 81 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సాధించిన కోహ్లీ, ఐపీఎల్‌లో 800 ఫోర్లు కొట్టిన తొలి ఆటగాడయ్యాడు. లక్నో, ముంబైపై డక్‌లు ఎదుర్కొన్నా, కోల్‌కతాపై (60 బంతుల్లో 105లి) అజేయ శతకంతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. 13 ఇన్నింగ్ లల్లో 542 పరుగులు చేశాడీ రన్ మెషీన్. బ్యాటింగ్ యావరేజ్ 54.20. ఇందులో అయిదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉంది.తాజాగా తన చిన్నప్పటి కోచ్ రాజ్ కుమార్ శర్మను కలిశాడు విరాట్ కోహ్లీ. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తన విజయానికి ఆయనే కీలక కారణమని కోహ్లీ స్పష్టం చేశారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో రాజ్ కుమార్ శర్మ కష్టం ఎంతో ఉందని పేర్కొన్నాడు. దశాబ్దాలపాటు రాజ్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. "రాజ్‌కుమార్ శర్మ సార్ నన్ను ఎనిమిదేళ్ల వయస్సు నుండి చూస్తున్నారు, అప్పటి నుండి నేను ఆయన అకాడమీలో శిక్షణ పొందాను. ఆట గురించి నాకు తెలిసిన ప్రతిదీ, బ్యాటింగ్ టెక్నిక్స్ అన్నీ ఆయనే నేర్పించారు. ఈ రోజు నేను ఉన్న ఆటగాడిని కావడానికి ఆయన కారణం." అని చెప్పాడు. రెడ్ బాల్ క్రికెట్ పట్ల వారిద్దరూ తమ అపారమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫార్మాట్‌కు ఉన్న ప్రాముఖ్యత గురించి వివరించారు. రాజ్ కుమార్ శర్మ మాట్లాడుతూ విరాట్ కోహ్లీతో ఎల్లప్పుడూ రెడ్ బాల్ క్రికెట్ గురించే చెప్పేవాడినని, అదే నిజమైన క్రికెట్ అని వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయంతో విరాట్ కోహ్లీ ఏకీభవించాడు. తమకు క్రికెట్ వారసత్వం అంటే రెడ్ బాల్ ఫార్మటేనని స్పష్టం చేశారు.

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి



టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్ఘానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం.సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్ తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు. మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.




# లఖ్‌నవూ బౌలర్‌పై సునీల్ గావస్కర్ విమర్శలు!

గతమ్యాచ్‌లో నోట్ సెలబ్రేషన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ ఆకాశ్ సింగ్ తాజాగా రాజస్థాన్ రాయల్స్‌పై తేలిపోయాడు. ఈ మ్యాచ్‌లో మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ పడగొట్టి 57 పరుగులు ఇచ్చాడు. దీంతో అతడిపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ విమర్శలు చేశాడు. ఆ చీటీ ఇప్పుడు ఎక్కడికి పోయిందంటూ ఫైర్ అయ్యాడు. అయితే ఆకాశ్ ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో అదరగొట్టాడు. 3 వికెట్లు తీసి లఖ్‌నవూ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలో తొలి వికెట్ పడగొట్టిన తర్వాత జేబులో నుంచి చీటీ తీసి కెమెరాకు చూపించాడు. ఇలా నోట్ సంబరాలతో వైరల్ అయ్యాడు. ఇక తాజా మ్యాచ్‌లోనూ ఫ్యాన్స్ అలాంటి ప్రదర్శనే ఆశించారు. కానీ, ఇక్కడ ఆకాశ్ బౌలింగ్ తేలిపోయింది. దారాళంగా పరుగులు ఇచ్చాడు. దీంతో కామెంటరీ బాక్స్‌లో ఉన్న గావస్కర్ ఆకాశ్‌పై విమర్శలు చేశాడు. 'ఇప్పుడు ఆ 'చిట్' (చీటీ) ఎక్కడ ఉంది' ఆ చిట్ జేబులోనే ఉంది కదా అని నేను అడుగుతున్నాను. ఒక ఓవర్‌లో ఆరు బంతులు ఉంటాయి. అందులో బహుశా ఒక్క బంతికి మాత్రమే వికెట్ దొరకవచ్చు. అతడు వేస్తున్న మిగిలిన ఐదు బంతులను బ్యాటర్లు బౌండరీలకు తరలిస్తున్నారు. అలా 17 బంతుల్లో ఆకాశ్ 48 పరుగులు సమర్పించుకున్నాడు" అని గావస్కర్ అన్నాడు. ఐపీఎల్‌లో యువ క్రికెటర్లు నోట్ సంబరాలు చేసుకోవడంపై మాజీలు స్పందించారు. ఇది క్రికెట్‌లో ట్రెండ్ కాదని, ఆ చిటీలను బయట పడేయండి అంటూ సౌతాఫ్రికా మాజీ డెల్ స్టెయిన్ రీసెంట్‌గా ఎక్స్‌లో పోస్టు చేశాడు. 'ఆ కాగితాలను (చీటీలను) పక్కన పడేసే సమయం వచ్చింది. ఆ సెలబ్రేషన్ ఇప్పుడు ట్రెండింగ్‌లో లేదు. క్రికెట్‌లో అది ట్రెండింగ్ కూడా కాదు' అని స్టెయిన్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.లఖ్‌నవూ రీసెంట్‌గా చెన్నైతో మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో ఆకాశ్ సింగ్ 3 వికెట్లతో రాణించాడు. దీంతో అతడు మైదానంలో నోట్ సంబరాలు చేసుకున్నాడు. అంటే తన జేబులో నుంచి చీటీ తీసి కెమెరాకు చూపించాడు. తాజా మ్యాచ్‌లో విఫలం అవ్వడంతో గావస్కర్ విమర్శించాడు. అయితే ఇటీవల కాలంలో ఐపీఎల్‌లో యంగ్ ప్లేయర్లు నోట్ సంబరాలు చేసుకోవడం కామన్‌గా మారింది. గతేడాది సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఈ రకమైన సంబరాలు చేసుకోగా, ఈ సీజన్‌లో చెన్నై బ్యాటర్ ఉర్విల్ పటేల్, ముంబయి బౌలర్ రఘు శర్మ అదే ఫాలో అయ్యాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్ ఘన విజయం సాధించింది. జైపుర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. లఖ్‌నవూ నిర్దేశించిన 221 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 19.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. యువ సంచల నం వైభవ్ సూర్యవంశీ (93 పరుగులు, 38 బంతుల్లో), ధ్రువ్ జురెల్ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. లఖ్‌నవూ బౌలర్లలో ఆకాశ్ సింగ్, మెహ్సిన్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (96 పరుగులు) త్రుటిలో సెంచరీ మిస్ చేసుకున్నాడు.




# విరాట్ కోహ్లీ సంపాదన ఎంతో తెలుసా..?

ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెట్ క్రీడా పండుగ ఇండియన్ ప్రీమియర్ లీగ్. 2008లో ప్రారంభమైన ఈ క్యాష్ రిచ్ లీగ్, ప్రస్తుతం 19వ సీజన్‌ను (ఐపీఎల్ 2026) విజయవంతంగా జరుపుకుంటోంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఐపీఎల్ ద్వారా అత్యధిక పారితోషికం అందుకున్న ఆటగాడిగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్, 'రన్ మెషీన్' విరాట్ కోహ్లీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. 'ఫ్యానాటిక్ స్పోర్ట్స్', 'హురున్' సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. కోహ్లీ తన ఐపీఎల్ కెరీర్‌లో కేవలం ఫ్రాంచైజీ పారితోషికం రూపంలోనే ఏకంగా రూ.230.2 కోట్లు ఆర్జించాడు.2008లో కేవలం 19 ఏళ్ల వయసులో అండర్-19 వరల్డ్ కప్ గెలిచి వచ్చిన కోహ్లీని ఆర్‌సీబీ తొలి వేలంలో కేవలం రూ.12 లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది. 18 ఏళ్లుగా ఒకే ఒక్క ఫ్రాంచైజీకి ఆడుతూ, అత్యధిక పారితోషికం అందుకుంటున్న ఆటగాడిగా కోహ్లీ ఎదిగిన తీరు అద్భుతం. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ మొత్తం ఐపీఎల్ సంపాదన రూ.230 .2 కోట్లుగా లెక్క తేలింది. అయితే ఈ డబ్బు ఆయన కేవలం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ ద్వారానే సంపా దించడం విశేషం. ఐపీఎల్‌లో అత్యధికంగా సంపాదించిన ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లీ తర్వాత భారత సీనియర్ ఆటగాళ్లే ఆధిపత్యం చలాయిస్తున్నారు.

# వైభవ్ పలు రికార్డులు నమోదు




రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్‌తో ట్రెండింగ్‌లోకి వచ్చాడు. తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్‌లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్‌లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్‌లో ఐపీఎల్‌లో సింగిల్ ఎడిషన్‌లో 50 సిక్స్‌లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్‌లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్‌లో రెండో సీజన్‌లోనే ఈ ఆరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్‌లో వైభవ్ తాజా మ్యాచ్‌తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్‌ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్‌లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్‌లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్‌గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళ్లు. ఈ సీజన్‌లో వైభవ్ క్రీజులోవచ్చుడంటే చాలు ఫోర్లు, సిక్సలతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్‌తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్ పేరిట ఉండేది. ఈ లిస్ట్‌లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్‌తో ఉన్నారు 13 మ్యాచ్‌ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్‌లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్ 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా వైభవ్ టాప్‌లో కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ ప్రస్తుతం అతడి దగ్గరే ఉంది.అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయకముందే ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు బాదిన మూడో అన్‌క్యాప్డ్ బ్యాటర్‌గా వైభవ్ కొనసాగుతున్నాడు. ఈ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (573 రన్స్, 2024లో)ను అధిగమించాడు. కాగా ఈ లిస్ట్‌లో రాజస్థాన్ యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ టాప్‌లో ఉన్నాడు. అతడు 2023లో రాజస్థాన్ తరఫున 625 పరుగులు చేశాడు. జైస్వాల్ తర్వాత రెండో స్థానంలో షాన్ మార్ష్ ఉన్నాడు. మార్ష్ 2018లో పంజాబ్ కింగ్స్ తరఫున 616 పరుగులు సాధించాడు. అయితే రాజస్థాన్ ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై అయితే అక్కడా ఇంకో రెండు, మూడు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఈ జైస్వాల్ రికార్డు ఈ సీజన్‌లోనే బ్రేక్ అయినా ఆశ్చర్యం లేదు!



## దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం

బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చుని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

## బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్






'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బ్జడెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్

## సోషల్



దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక్ బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.
ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాక్‌డ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక్, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్ లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్ వర్తీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక్ బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది.

## ఫిలిం ఛాంబర్ పదవికి సునీల్ నారంగ్ రాజీనామా



తెలంగాణ చిత్ర పరిశ్రమలో ఒక అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష పదవికి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్, ఏషియన్ మల్టీప్లెక్స్‌ల అధినేత, నిర్మాత సునీల్ నారంగ్ హఠాత్తుగా రాజీనామా చేశారు. కేవలం వ్యక్తిగత కారణాల వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంటూ ఆయన ఫిలిం ఛాంబర్‌కు అధికారికంగా ఈమెయిల్ ద్వారా తన రాజీనామా లేఖను పంపించారు. సునీల్ నారంగ్ సమర్పించిన ఈ రాజీనామాను ఫిలిం ఛాంబర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ అత్యవసరంగా సమావేశమై ఆమోదించింది.అయితే, చిత్ర పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ రాజీనామా వెనుక టాలీవుడ్‌లో గత కొంతకాలంగా నడుస్తున్న 'పర్సంటేజీ విధానం' వివాదమే ప్రధాన కారణమని తెలుస్తోంది. థియేటర్ల నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో సింగిల్ స్క్రీన్ థియేటర్లలో కూడా మల్టీప్లెక్స్‌ల తరహాలోనే కలెక్షన్ల పర్సంటేజీ సిస్టమ్ (షేరింగ్ విధానం) అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ, టాలీవుడ్‌కు చెందిన పలువురు అగ్ర నిర్మాతలు మాత్రం ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడం, ఎగ్జిబిటర్ల తరఫున నిలబడిన సునీల్ నారంగ్‌పై కొంతమంది నిర్మాతల నుండి తీవ్ర ఒత్తిడి, విమర్శలు రావడంతోనే ఆయన తీవ్ర అసంతృప్తితో పదవి నుంచి తప్పుకున్నట్లు ఫిలిం నగర్‌లో గట్టిగా వినిపిస్తోంది.ఈ హఠాత్ పరిణామంతో ఖాళీ అయిన అధ్యక్ష స్థానాన్ని భర్తీ చేసేందుకు ఫిలిం చాంబర్ వర్గాలు వేగంగా అడుగులు వేస్తున్నాయి. ప్రస్తుత సమాచారం ప్రకారం, రేపు తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ నూతన అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు ప్రత్యేకంగా ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. టాలీవుడ్‌లో థియేటర్ల యజమానులకు, నిర్మాతలకు మధ్య పంతాలు నడుస్తున్న ప్రస్తుత తరుణంలో రాబోయే కొత్త అధ్యక్షుడు ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తారనేది ఇప్పుడు ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది.

## మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి మరో బ్యూటీ



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, నటి-దర్శకురాలు మంజుల ఘట్టమనేని కూతురు జాన్వీ స్వరూప్ ఘట్టమనేని గుర్తున్నారా? తాజాగా ఈ యంగ్ బ్యూటీ కార్‌లో దిగిన కొన్ని అందమైన ఫోటోలను ఆమె తల్లి మంజుల సోషల్ మీడియాలో షేర్ చేశారు. లైట్ బ్లూ ట్యాంక్ టాప్, బ్లాక్ కార్గో ప్యాంట్స్‌తో క్యాజువల్ స్ట్రీట్ వేర్ లుక్‌లో జాన్వీ మెరిసిపోతోంది. ఈ ఫోటో షూట్ చూసిన నెటిజన్లు ఘట్టమనేని మూడో తరం వారసురాలు హీరోయిన్ మెటీరియల్ అంటూ తెగ పొగిడేస్తున్నారు. ఆ విశేషాలు చూద్దాం..ఘట్టమనేని ఫ్యామిలీ నుండి మరో క్రేజీ ఎంట్రీ: తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఘట్టమనేని ఫ్యామిలీకి ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. లెజెండరీ నటుడు కృష్ణ గారి వారసత్వాన్ని మహేష్ బాబు సూపర్ స్టార్‌గా ముందుకు తీసుకెళ్తున్నారు. ఇప్పుడు అదే ఫ్యామిలీ నుండి మూడో తరం వెండితెరపై సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే రమేష్ బాబు కుమారుడు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేసాడు. త్వరలో అతని మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. వారితో పాటే మంజుల కుమార్తె జాన్వీ స్వరూప్ కూడా హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వడానికి గ్రాండ్‌గా ప్లాన్ చేసుకుంటోంది.

## చిరంజీవి గొప్ప మనసు..

### ఎప్‌సెట్ టాపర్‌ను సత్కరించిన మెగాస్టార్



"నువ్వు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకో.. నిన్ను మెగాస్టార్ చిరంజీవి దగ్గరకు తీసుకెళ్లి ఆశీర్వాదం ఇప్పిస్తా" అని ఒక తండ్రి తన కూతురికి ప్రామిస్ చేశారు. పట్టుదలతో కష్టపడి చదివిన ఆ అమ్మాయి తెలంగాణ ఎప్‌సెట్‌లో స్టేట్ టాపర్‌గా నిలిచింది. తాజాగా ఆ 'మెగా' కల కూడా నిజమైంది.
తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో సంచలనం సృష్టించిన ఎం.రుషి వెనక ఓ ఆసక్తికరమైన కథ ఉంది. రుషి తండ్రి చిన్నప్పటి నుంచి చిరంజీవికి పెద్ద అభిమాని. రుషికి కూడా మెగాస్టార్ అంటే చాలా ఇష్టం. దీంతో ఎప్‌సెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధిస్తే స్వయంగా ఆయన దగ్గరకు తీసుకెళ్లి కల్పిస్తానని తండ్రి మాటిచ్చారు. కష్టపడి చదివిన రుషి స్టేట్ టాపర్‌గా నిలిచింది.రుషి సాధించిన ఈ విజయం సాధారణమైనది కాదు. ఇంజినీరింగ్ విభాగంలో గత 40 ఏళ్లుగా (1986 తర్వాత) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఏకైక అమ్మాయిగా రుషి రికార్డు సృష్టించింది. మగపిల్లలదే హవా అనుకునే ఈ విభాగంలో ఓ అమ్మాయి టాపర్‌గా నిలవడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.తనను కలవడానికి వచ్చిన ఈ యంగ్ అచీవర్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. రుషి సాధించిన అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ ఆమెను శాలువాతో సత్కరించారు. ల్యాప్‌టాప్ బహుమానంగా ఇచ్చారు. ఇంత చిన్న వయసులోనే తండ్రి మాట కోసం అంతటి కఠినమైన పరీక్షలో టాప్ ర్యాంక్ సాధించడం గొప్ప విషయమని కొనియాడారు.ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత సివిల్స్ రాసి ఐఏఎస్ అధికారిణి కావాలన్నదే తన లక్ష్యమని రుషి చిరంజీవికి వివరించింది. ఆమె సంకల్పాన్ని విన్న మెగాస్టార్ ఎంతో సంతోషించారు. రుషి చదువును ఆపొద్దని.. తన నుంచి ఎలాంటి సహాయం కావాలన్నా మొహమాటం లేకుండా అడగాలని భరోసా ఇచ్చారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com